తీన్మార్
తెలుగు దినపత్రిక

# నిఘా ఒక సాకు...!

ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.తమ మీద నిఘా కోసం చైనా పంపిన పెద్ద బెలూన్ను కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఉదంతాన్ని సాకుగా చూపుతూ నిరసనగా ఫిబ్రవరి ఆరున జరపాల్సిన చైనా సందర్శనను వాయిదా వేసుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ ప్రకటించాడు. ఈ సందర్భంగా అమెరికాలో పెద్ద డ్రామా నడిచింది. దాన్నొక పెద్ద ఉదంతంగా అమెరికా, ప్రపంచం ముందు ఉంచేందుకు నానా హడావుడి చేసి, ముందుగా ప్రచారదాడికి పాల్పడ్డారు. వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, విమానాలను పంపి వాటిని, ఎగిరే పళ్లాలు, గ్రహాంతర వాసులుగా ప్రపంచాన్ని నమ్మించటమే కాదు, పలు సినిమాలు తీసి జనం మీదకు వదిలింది కూడా అమెరికన్లే అన్నది దాచేస్తే దాగదు. పిల్లలు ఆడుకొనే బంతిని కూడా గగన తలం నుంచి స్పష్టమైన ఫొటోలను తీయగల ఉపగ్రహాలను నేడు అనేక దేశాలు తిప్పుతున్నది తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్ లోని మన ప్రాంతంలో చైనా గ్రామాలను నిర్మిస్తున్నదంటూ అమెరికా పంపిన చిత్రాల సంగతి తెలిసిందే. ఆ గ్రామాలను తమ ప్రాంతంలోనే చైనా నిర్మించినప్పటికీ వక్రీకరించి మనలను ఎగదోసేందుకు అమెరికా చూసింది. దేశాల మధ్య పరస్పరం విశ్వాస లేమి, ఆధిపత్యం కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న స్థితిలో బెలూన్లతో సహా రకరకాల నిఘా అన్నది బహిరంగ రహస్యం. రెండవ ప్రపంచ పోరు తరువాత అనేక దేశాల మీదకు అమెరికన్లు బెలూన్లు వదిలారు. వాతావరణం కోసం వదిలినవి కూడా వాటిలో కొన్ని ఉండవచ్చు.వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, దేన్ని ఎందుకోసం వదిలిందీ ఇదమిద్ధంగా చెప్పలేము.ప్రపంచాన్ని తప్పుదారి పట్టించటంలో అమెరికాను మించింది లేదు. ఇరాక్‌లో లేని మారణాయుధాల గుట్టల గురించి ప్రచారం చేసి దాని మీద దాడికి దిగి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను హతమార్చింది. తరువాత ఎలాంటి మారణాయుధాలు లేవని ప్రకటించింది. తానే సృష్టించిన తాలిబాన్లనే మతోన్మాదులు ఏకుమేకుగా మారటం, తమ మీదకే ఎదురు తిరిగిందీ మన కళ్ల ముందే జరిగింది. అంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్ విముక్తి వీరులుగా చిత్రించిందీ, ఆయుధాలు ఇచ్చిందీ, తరువాత ఉగ్రవాదులని ప్రచారం చేసి అణచివేసే పేరుతో రెండు దశాబ్దాల పాటు అక్కడ తిష్టవేసి, చివరికి వారితోనే రాజీ చేసుకొని పారిపోయింది అమెరికా అన్నది తెలిసిందే. అందువలన అమెరికా నందంటే నంది పందంటే పంది అని నమ్మాల్సిన పని లేదు. ప్రతి దేశమూ తన జాగ్రత్తలను తాను తీసుకుంటున్నది.వాతావరణం గురించి పరిశోధించేందుకు పంపిన యు–2 అనే తమ విమానం టర్కీలో కనిపించకుండా పోయిందని పైలట్ మరణించినట్లు 1960లో అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ప్రకటించాడు. అందరూ నిజమే అని నమ్మారు. కానీ కొద్ది రోజుల తరువాత సదరు విమాన పైలట్ ఫ్రాన్సిస్ గారీ పవర్స్ తమ వద్ద ప్రాణాలతో ఉన్నాడని నాటి సోవియట్ నేత కృశ్చేవ్ ప్రకటించి అమెరికా గాలితీశాడు. ఆ నిఘా విమానాన్ని ఆ ఏడాది మే ఒకటవ తేదీన సోవియట్ క్షిపణులు కూల్చి వేశాయి, పైలట్ బతికాడు. దాన్ని పంపింది నిజమే అని తరువాత ఐసెన్ హోవర్ అంగీకరించినా కనీసం విచారం కూడా ప్రకటించలేదు. తరువాత రెండు దేశాల మధ్య విబేధాలు మరింత ముదిరాయి. ఇక్కడ ఒక ఆసక్తికర అంశం గురించి చూడాలి. అనేక రంగాల్లో ముందున్న అమెరికా తన దగ్గర ఎంత ప్రమాదకర అస్త్రం ఉందో ప్రపంచాన్ని బెదిరించేందుకు అవసరం లేకున్నా జపాన్‌పై అణుబాంబు వేసింది. దాన్ని సమర్థించుకొనేందుకు తమ పెరల్ హార్బర్ మీద దాడి జరిపిందనే కట్టుకథను ప్రచారం చేసింది. నిజానికి ఆ బాంబును చూపి సోవియట్ మీద పైచేయి తమదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఉంది.2001లో దక్షిణ చైనా సముద్రం మీద నిఘా కోసం వచ్చిన అమెరికా విమానాన్ని చైనా విమానాలు వెంటాడి, తమ స్థావరంలో దిగేట్లు చేశాయి. చైనా సత్తాను తక్కువ అంచనా వేసిన ఆ విమాన సిబ్బంది, దాన్ని నడిపించిన విభాగానికి ఆ ఉదంతం పెద్ద ఎదురుదెబ్బ. మనం చైనా గుట్టు తెలుసుకోవటం సంగతి అటుంచి విమానాన్ని దారి మళ్లించకుండా, పేల్చివేయకుండా వారి స్థావరానికి పంపి తమ ఆధునిక నిఘా సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు సమర్పించుకున్నామని అమెరికన్లు లోలోపల కుమిలిపోయారు.ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు. సూది కోసం సోదికి పోతే పాత గుట్టులన్నీ బయటపడినట్లుగా బెలూన్ ఉదంతం మీద అమెరికా చేసిన రచ్చ ఒక విధంగా దానికే ఎదురుతన్నింది.

# బిఆర్ఎస్, బిజెపి లను ఓడించండి

**– అసమర్ధ, అబద్దాలతో మోసం చేస్తున్నారు**
**– జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మరళి**

భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): అసమర్ధ, అబద్దాల, అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించండని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ బస్సుయాత్ర 14 వరోజు మంగళవారం నాడు భువనగిరి జిల్లా లోని బిబీనగర్, భువనగిరి లో జరిగిన కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మురళి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవినీతి జరిగిందన్నారు. అవినీతి ఫలితంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం నాశనం అయిందన్నారు. నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతుబంధు రైతులు కానీ రైతులకు జేబులు నింపుతుందన్నారు. చిన్నస్థాయి రైతులు, రైతు కూలీల బతుకులు అద్వానంగా మారాయన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసిన నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలన్నారు.





కేంద్రంలో మోడీ ప్రభుత్వం విదేశాలలో ఉన్న నల్ల ధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే భారీ ఎజెండాను ప్రకటించి మొండి చేయి చూపిందన్నారు. కానీ బడా కార్పొరేట్ కంపెనీలకు 16లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. ప్రజల మధ్య కులమత బేధాలు రెచ్చగొట్టే విధానాలు అమలు చేస్తూ, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. మోడీ విధానాలను 9 ఏళ్లుగా కేసీఆర్ సమర్థిస్తూ వచ్చారన్నారు. వీరికి మతతత్వ ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందన్నారు. ఈ మూడు పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ ఓట్లు, సీట్ల రాజకీయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ పద్మజా షా, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ప్రొపెసర్ రమ, టిడిఎఫ్ మహిళా నాయకురాలు స్వరూప, నైనాల గోవర్దన్, హన్మేష్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పియంసి రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం, పులి కల్పన, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు మామిడికాయల పరశురాం, సామాజికోద్యమ నాయకులు కొడారి వెంకటేశ్, సామ మల్లారెడ్డి, పొలిశెట్టి అనిల్, వైఎస్సార్ టిపి జిల్లా అధ్యక్షులు అతహార్, శ్రీనివాసాచార్యులు, చిలుకమారి గణేష్ మాదిగ శేక్ హమీద్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జానీ, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయకులు రాచకొండ జనార్థన్, కెవిడి ఉప్పలయ్య, బర్రె ప్రమీల, స్వరూప, పల్లెర్ల వెంకటేశం, ఎర్ర శ్రీరాములు విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

**– చిట్యాల రోడ్ షో లో పాల్గొన్న కేటీఆర్**
**– ప్రతిపక్షాల మాటలు విని గందరగోళానికి గురికావద్దు**
**– బిఆర్ఎస్ గెలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయి**
**– చిరుమర్తి లింగయ్య భారీ మెజారిటీతో గెలిపించాలి**
**– బిఆర్ఎస్ గెలిస్తే కెసీఆర్ ముఖ్యమంత్రి.... కాంగ్రెస్ గెలిపిస్తే ఎవరు....?**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చిట్యాల పట్టణంలో జరిగిన రోడ్ షో కి హాజరైనారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ప్రతిపక్షాల మాటలు విని గందరగోళానికి గురికావద్దు బిఆర్ఎస్ గెలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయి. నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి చిరిమర్తి లింగయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే కేసిఆర్ ముఖ్యమంత్రి అవుతారు. కాంగ్రెస్ గెలిస్తే ఎవరు ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. గ్యారంటీ పథకాల మాదిరిగా ఆరు నెలలకి ఒక సారి ముఖ్యమంత్రులు మారుతారని ఎద్దేవా చేశారు. ఎన్నికలు రాగానే అందరూ వస్తారు ఎవరు గందరగోళానికి గురై ఓట్లు వేయొద్దు, కాంగ్రెస్ బిజెపి పార్టీ వాళ్ళు వచ్చి మనల్ని గందరగోళానికి గురి చేస్తే ఎవరు అయోమయానికి కూడా గురి కావద్దని పిలుపునిచ్చారు. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల అభివృద్ధి చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వాళ్లు 25 సంవత్సరాలు మనల్ని పాలించారు. కరెంటు, నీరు కోసం మనం పడ్డ బాధలు మనకు మళ్ళీ మనం గుర్తు చేసుకుని బాధపడద్దని అన్నారు. భూమి ఉన్న లేకున్నా, తెల్ల రేషన్ కార్డు ఉంటే ఐదు లక్షల రూపాయలు కేసీఆర్ బీమా ఇస్తామని అన్నారు. భారతదేశానికి అన్నం పెట్టేది తెలంగాణ అయితే రాష్ట్రానికి వరి పండించి ఇచ్చేది నల్లగొండ జిల్లా నే అని అన్నారు. 18 సంవత్సరాల నిండిన ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మి ప్రసాద్ కింద రూ.3000/- రూపాయలు ఇస్తామని తెలియజేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఎమ్మెల్యేగా గెలవరు కానీ వాళ్ళు సీఎంలు అయితారని ఎద్దేవా చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపిస్తారా.. డబ్బులు ఉన్న డబ్బులు పంచే కోమటిరెడ్డి బ్రదర్స్ చెప్పిన వ్యక్తికి ఓట్లు వేసి గెలిపిస్తారా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి జానారెడ్డి పోటీ చేయరుగాని సీఎం అవుతారంట, ఉత్తంకుమార్ రెడ్డి 2018లో ఛాలెంజ్ చేశారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదాకా గడ్డం తీయని అన్నారు. పెంచుకుంటుండు తప్ప తీసేయడానికి బ్లేడు దొరకాలేదా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగు లింగం యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ లు బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర టిఆర్ఎస్ కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, గొర్రెల మేకల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, రామన్నపేట ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం, చిట్యాల ఎంపీపీ కొలను సునీత వెంకటేశం, నాయకులు చేపూరి రవీందర్, ఎడ్ల మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.








# ప్రచారంలో దూసుకెళ్తున్న కందాళ, పొంగులేటి

**– గట్టి పోటీ తప్పదు అంటున్న రాజకీయ విశ్లేషకులు**
**– ఇద్దరు బలమైన నాయకులుగా గుర్తింపు**
**– సహాయంలో కూడా ఎవరికి వారే సాటి**

పాలేరు ప్రతినిధి, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పుడు ఎక్కడ విన్నా ఆ నియోజకవర్గ గురించే ఒకటే చర్చ ఆ మాటకి వస్తె తెలంగాణ రాష్ట్రంలోనే ఆ నియోజకవర్గం గురించి పెద్ద చర్చనే నడుస్తుంది. ఆ నియోజకవర్గమే ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం 2009 కంటే ముందు ఎస్సి నియోజకవర్గం గా ఉన్న పాలేరు 2009 నియోజకవర్గాల పునర్విభజనతో జనరల్ స్థానంగా మారింది. ఆ తరువాత కూడా పాలేరు నియోజకవర్గం అన్ని నియోజకవర్గంలాగే ఉన్న స్థానిక నేత ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి 2018 రాజకీయ ప్రవేశంతో మొత్తం రూపు రేఖలు మారాయి. అప్పటివరకు బయటికి వాళ్ళు వచ్చారు. కందాళ ఉపేందర్ రెడ్డి కూడా ఇది నా పుట్టిన గడ్డ అంటూ స్థానికతను ముందుకు తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇదే ప్రచార అస్త్రంగా ఉపయోగిస్తున్నారు.







### ఇద్దరి నేతల మధ్య పోలికలు..

ఇంకా 15 రోజుల్లో జరగనున్న ఎన్నికలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కందాళ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పాలేరు అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి బరిలో నిలిచారు. ఈ ఇద్దరి నేతలకు చాలా దగ్గర పోలికలు ఉన్నాయి. ఇద్దరు నేతలు వ్యాపార రంగం నుండే రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. వారు ఎదుర్కొన్న తొలి ఎన్నికలోనే విజయం సాధించి బలమైన నాయకులుగా గుర్తింపు పొందారు. 2014 లో ఖమ్మం ఎంపీ గా పొంగులేటి గెలిస్తే , 2018 ఎన్నికలో కందాళ ఎమ్మెల్యే గా గెలుపుపొందారు. అప్పటి నుండి వారు మాస్ లీడర్ లాగా మారారు. తమ మన అనే తారతమ్యం లేకుండా కష్టం వచ్చిందని తెలిస్తే ఈ ఇద్దరు నేతలు సహాయం అందించడంలో ఎవరికి వారే సాటి. సాటి మనిషి కష్టాన్ని చూసి స్పందించడం ,ప్రేమతో దగ్గరకు తీసుకోవడం ఇద్దరిలో చూడవచ్చు ప్రజల మధ్యకు వచ్చినప్పుడు హంగు ఆర్భాటాలకు పోకుండా తమకు చేతనైన సాయం అందిస్తూ వస్తున్నారు. ఇద్దరు నేతలకు కూడా సౌమ్యులుగా పేరుంది. అయితే ఈ ఇద్దరి పై పాలేరు ప్రజలు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. ఎవరు గెలిచినా తమకు అండగా ఉండే వారే కావడంతో ఎవరు గెలిచినా తమకు రాబోయే కాలంలో ఇబ్బందులు ఉండవని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### ప్రచారంలో దూకుడు..

పోలింగ్ కు మరి కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ఇరువురు నేతలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బరిలో నిలిచిన ఇద్దరి నేతల గెలుపుకోసం వారి వారి కుటుంబ సభ్యులు కూడా ప్రచారంలో దూసుక పోతున్నారు. మరో వైపు తమ వైపు వచ్చే వారిని పార్టీ కండువా కప్పి చేరికలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

### ఇద్దరి మధ్య గట్టి పోటీ తప్పదా...?

ఇద్దరు బలమైన నాయకులు కావడం ఆర్థికం గాను బలమైన వారే కావడంతో ఈసారి నియోజకవర్గంలో డబ్బు ఖర్చుకు వెనుకాడరు అనే ప్రచారం జరుగుతుంది. ఇద్దరికీ ఉన్న మంచి పేరు, పాలేరు ప్రజలు తమ నాయకుడిగా ఒక్కరినే అనుకునేలా లేదు.ఎవరికి ఓటు వేయాలో ఒక నిర్ణయానికి ఇప్పుడే వచ్చేలా లేరు. ఏదైనా పాలేరు లో గెలుపు అంత సులువుగా ఉండేలా కనిపించడం లేదు. ఈ ఇద్దరి మధ్య టఫ్ ఫైట్ తప్పదు అనే చర్చ జరుగుతుంది. చూడాలి గెలిచేది ఎవరు. ఓడిపోయేది ఎవరో చూడాలి

# కీలక నిర్మాణాలపై ప్రధాన దృష్టి!

సంగారెడ్డి:గోదావరి జలాలను జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని పొలాలకు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల నిర్మాణాలను చేపడుతోంది. గతేడాది ఫిబ్రవరి 21న సీఎం కేసీఆర్ నారాయణఖేడ్‌లో ఈ పథకాలకు శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు తాగడానికే ఇబ్బందులు పడిన ప్రాంతంలో త్వరలోనే గోదావరి జలాల సవ్వళ్లు వినిపించనున్నాయని ఆయన స్పష్టం చేశారు. రూ.4,427 కోట్ల అంచనా వ్యయంతో అందుబా టులోకి తేనున్న ఈ ఎత్తిపోతల ద్వారా నాలుగు నియోజకవర్గాలోని 3,90,417 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది.

ఇటీవల బడ్జెట్లో కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.2,650 కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా రెండు ఎత్తిపోతలకూ నిధులు వస్తాయని ఆ శాఖ చీఫ్ ఇంజినీర్ అజయ్‌కుమార్ తెలిపారు. సింగూరు నుంచి నీటిని తోడి సాగుకు అందించన్నారు. ఇందులో పంప్‌హౌజ్‌ల నిర్మాణమే కీలకమని అధికారులు చెబుతున్నారు. తొలుత వీటి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడంపై దృష్టి సారిస్తున్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల కోసం జహీరాబాద్ మండలం హొూతి(కె), బసవేశ్వరకు మనూరు మండలం బోరంచ వద్ద వీటిని నిర్మించనున్నారు. ప్రధాన కాలువతో పాటు పంప్‌హౌజ్‌ల పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన భూమిని సేకరించేలా నోటిఫికేషన్ ఇచ్చారు. హొూతి(కె)లో 46ఎకరాలు, బోరంచ వద్ద 40 ఎకరాలు తీసుకునేలా ఈ ప్రక్రియ పూర్తి చేశారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సు





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు జిల్లా విద్యా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరి లోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం మన దేశ సంపదని, ఈ బాల్యాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని, బాల్య వివాహాలు చట్ట ప్రకారం నిషేడింపబడినను సంఘములో ఇంకా కొనసాగడం అమానుషం అని, విద్యార్థులకు చట్టాలపై అవగాహన విద్యార్థి దశ నుండె తీసుకురావాలని తెలిపి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు - సంబంధిత చట్టాలు అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించిన దానిపై పోటీలో పాల్గొన్న విద్యార్థినలకు సర్టిఫికేట్లు మరియు డిక్షనరీలు అందచేసారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్లు కొడారి వెంకటేశం, రాంబాయి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వ్యాపార కేంద్రంగా మారిన కాంగ్రెస్ పార్టీ

**- బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట్ల స్వామి యాదవ్**



ఆలేర్ టౌన్, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యే టికెట్లను కోట్ల రూపాయలకు అమ్ముకొని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వ్యాపార కేంద్రంగా మార్చాడని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తొట్ల స్వామి యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజాయితీతో పని చేసిన నాయకులకు అవకాశం ఇవ్వకుండా దొడ్డి దారిన కోట్ల రూపాయలు తీసుకొని అర్హులైన వారికి రేవంత్ రెడ్డి అన్యాయం చేశారని విమర్శించారు. సీఎం అవుతానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని, కాంగ్రెస్ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని తెలిపారు. బీసీలను వేరుచేసి ఓటర్లను చీల్చాలని కాంగ్రెస్ చేస్తుందన్నారు. ధరణి, ప్రాజెక్టుల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు అర్థరహితం అన్నారు. పీసీసీ అధ్యక్ష పదవిని 50 కోట్లతో కొనుక్కున్న రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పరిదే సంతోష్ , బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, నాయకులు కరికె మల్లేష్, మధ్యల నరేష్, ఏదునూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మీ ఉత్సాహం చూసి నా కళ్ళలో ఆనందభాష్పాలు వస్తున్నాయి







**- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

పాలేరు ప్రతినిధి, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): అవకాశవాదులు ఇతర, ప్రలోబాలకు గురై కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లినా ఇంకా అనేక మంది నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా ప్రజలు నా వెంటే ఉన్నారని, వారి ఉత్సాహం చూస్తుంటే నా కళ్ళ వెంట ఆనందభాష్పాలు వస్తున్నాయని కొద్ది సేవు కన్నీళ్లు పెట్టుకొని తీవ్ర ఉద్వేగానికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి లోనైయ్యారు. మంగళవారం పాలేరులోని బీవి రెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన బూత్ కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ కొద్దిమంది స్వార్ధపరులు పార్టీ వీడినా రెట్టింపు ఉత్సాహంతో మీరు సైనికులవలే పని చేస్తూ పట్టుదలతో గ్రామ గ్రామాన తిరిగి చేస్తున్న ప్రచారం చేస్తుంటే నేను మంత్రముగ్ధున్నీ అయ్యానని, మీకేమిచ్చి మీ ఋణం తీర్చుకోనూ అంటూ కంటకన్నీరుపెట్టి ఆనందభాష్పాలు రాల్చారు. ప్రజలు నా వాళ్ళుగా భావించాను, నాశక్తికి మించి పని చేశా. అయిన నన్ను మోసం చేయటం తగునా అంటూ ప్రశ్నించారు. వందలాది మంది ప్రజలు వివిధ పార్టీల నుండి ప్రతి రోజు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని గుర్తు చేశారు. నాయకులు పార్టీ నుండి వెళ్ళినంత మాత్రాన నష్టమేమి లేదని,నా సేవా దృక్పధం ప్రజల హృదయంలో చిరస్థాయిగా నాటుకుపోయిందని అన్నారు. నియోజకవర్గం ప్రజలంతా ఈ నెల 30 వ తేదిన జరిగే ఎన్నికల్లో ఓట్ల రూపంలో తీర్పు చెప్పుతారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# నిరుపేద కుటుంబానికి అండగా వేముల వీరేశం

**- అనారోగ్యంతో బాధపడుతూ మహిళ మృతి**




రామన్నపేట, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నాలికె మారమ్మ అనే మహిళ మరణించారు. వీరి కుటుంబం పేదరికంలో ఉండటంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ద్వారా వేముల వీరేశం కు అందిన సమాచారం మేరకు ఆ కుటుంబానికి ఆమె అంత్యక్రియలకి అయ్యే ఖర్చులు పూర్తిగా తానే ఇస్తానని తెలిపి, ఖర్చులకి సంబందించి గ్రామానికి చెందిన మండల నాయకులు శంబాల వెంకటేశం దగ్గరుండి అక్కడి కార్యక్రమాలు పూర్తిగా చూసుకోవాలని సూచించగా, ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి అండగా ఉండి అంత్యక్రియలు పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం గ్రామ శాఖ, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, మాజీ సర్పంచ్ శంబాల ముత్తయ్య, కిష్టయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# గడ్డం కాంతయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రూ.5000/- అందజేసిన మేరు సంఘం నాయకులు**



భువనగిరి జిల్లా ప్రతినిధి,నవంబర్ 14(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా, పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామానికి చెందిన గడ్డం కాంతయ్య అనారోగ్య కారణంగా చికిత్స పొందుతూ గుండెనొప్పితో మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి మేరు సంఘం జిల్లా నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి రూ.5000/- రూపాయలు దోమకొండ సత్యనారాయణ మేరు లవణం ఉపేందర్ మేరు అంతక్రియలో పాల్గొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం అంజయ్య, గడ్డం నరేష్ కుమార్, గడ్డం వినోద్, కీర్తి వెంకటేష్, కీర్తి రమేష్, కీర్తి రాములు, లవణం వెంకటేష్, లవణం మురళి, తేలేపల్లి కిషోర్, తేలేపల్లి ఈశ్వర్, తేలేపెల్లి నవీన్ కుమార్,మునిగాల మహేష్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఓడించేందుకు కెసిఆర్ కుట్ర చేస్తున్నారు

**- మీ మనస్సులో ఉన్న హస్తం గుర్తుకు ఓటేయండి**
**- గెలిచాక పాలేరును అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా**
**- తిరుమలాయపాలెం మండలం ఎన్నికల పర్యటనలో పొంగులేటి**





పాలేరు ప్రతినిధి, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): పదేళ్లలో దోచుకుని దాచుకున్న లక్షకోట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నాడు... రేవంత్ రెడ్డిని ... నన్ను ఓడించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాడు... ఇందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యేకు 200 కోట్లు పంపించాడు... అక్కాచెల్లెమ్మలు ఆ డబ్బులు మీవే... వివిధ రూపాల్లో మీ దగ్గర దోచుకున్న డబ్బుల్లోనే కొంత తిరిగి మీకు ఇస్తున్నారు... వాటిని తీసుకుని మీ మనస్సులో ఉన్న హస్తం గుర్తుకు ఓటేయండని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని తిరుమలాయపాలెం, కొక్కిరేణి, యర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్ల చెర్వు, దమ్మాయిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతీ గ్రామంలోనూ పొంగులేటికి పూలతో ఘనస్వాగతం లభించింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యనే ఉన్న శీనన్న కావాలా... పదవి ఉండి కూడా ఏమీ చేయలేని వారు కావాలా మీరే నిర్ణయించుకుని ఓటేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. కొంతమంది నాయకులు తిరుమలాయపాలెం మండలాన్ని దత్తత తీసుకోవాలని కోరుతున్నారని, కానీ మీ అందరికీ మాట ఇస్తున్నా ఒక్క తిరుమలాయపాలెమే కాదు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలను దత్తతగా తీసుకుని అభివృద్ధిలో ఉరుకులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ యర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడు బెల్లం రాము, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి వీరభద్రం, వైఎస్సార్ టీపీ నుంచి నర్సింహారావు, కొత్త బాలాజీ తదితరులు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, ఎంపీపీ మంగీలాల్, రామసహాయం నరేష్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, తాటికొండ కిరణ్, పోట్ల కిరణ్, ఎంపీటీసీలు అంబేద్కర్, చుంచు వెంకటేశ్వర్లు, సైపుద్దీన్, బత్తుల రవికుమార్, కర్నాటి రాజేంద్ర ప్రసాద్, ముక్కపాటి నాగేశ్వరరావు, పూర్ణచందర్రావు, ఉప సర్పంచ్ శ్రీను, సంద్ర వెంకన్న, సత్తిపాటి నాగేశ్వరరావు, సర్పంచ్ లు రాజు, చుంచు రాములు, ఎంపీటీసీ గోళ్ల లింగయ్య, సీపీఐ మండల బాధ్యులు బత్తుల రాధాకృష్ణ, ఉన్నం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం ప్రజా ఆశీర్వాద సభ తో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

**- సిఎం సభకు పోటెత్తిన జనం**
**- సంతోషం వ్యక్తం చేసిన కేసీఆర్**






ఇబ్రహీంపట్నం, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం గులాబీ మయమైంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఖానాపూర్ గేట్ వద్ద సిఎం కేసీఆర్ హాజరైన ప్రజా ఆశీర్వాద సభకు జనం పోటెత్తారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభ సూపర్ సక్సెస్ అయింది. పార్టీ శ్రేణులోనూ ఈ సభ జోష్ నింపడంతో పాటు ఇబ్రహీంపట్నం లో గులాబీ తిరుగులేని శక్తిగా ఉంధనే సంకేతాన్ని జనంలో బలంగా పంపింది. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వ్యూహాన్ని, రాజకీయ చతురతను, అయన నాయకత్వం మీద ఉన్న విశ్వాసాన్ని ఈ సభ నిరూపించింది. ఇబ్రహీంపట్నం లో మంగళవారం రోజు నిర్వహించిన సి ఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ తో గులాబీ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతు రాష్ట్రంలో ఒక వెయ్యి 18 గురుకుల కళాశాలలు ఏర్పాటు చేశామని, అందులో మీర్ఖాన్పేట లో మెడికల్ కాలేజీ వచ్చిందని, రాష్ట్ర తలసరి ఆదాయం పెరిగిందని, తలసరి విద్యుత్ వాడకం 1100 యూనిట్ల నుండి 2200 యూనిట్స్ పెరిగింది. ఇబ్రహీంపట్నంలో చెరువులోకి నీరు రావాలని 36 కిలోమీటర్ల నాలాను అభివృద్ధి చేస్తే చెరువులోకి నీరు వచ్చిందని, పాలమూరు ఎత్తిపోతల పథకం పై కేసులన్నీ ఎత్తివేయడం జరిగిందని, త్వరలోనే మునుగోడు శివన్నగూడ నుండి లక్ష ఎకరాలకు నియోజకవర్గంలోని రైతులకు నీరు అందిస్తామన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులకు భూమి మీద అధికారం, రైతు బంధు ద్వారా రానున్న రోజుల్లో 16 వేల రూపాయలు ఎకరాకు అందించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు ద్వారా రాష్ట్రంలో 3 కోట్ల మందికి పరీక్షలు చేసి 80 లక్షల మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది. ఇబ్రహీంపట్నంలో ఫాక్స్ కాన్ కంపెనీ ద్వారా రానున్న రోజుల్లో లక్ష మందికి ఉద్యోగాలు, దళిత బంధులో నియోజకవర్గానికి ప్రథమ పాత్ర ఉంటుందని తెలిపారు. మంచిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం వల్ల ఇబ్రహీంపట్నం నియోజకవర్గంని 2 వేల 931 కోట్లతో అభివృద్ధి చేశామని, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీని గెలిపించవలసిన అవసరం ఉందని, నియోజకవర్గంలో ప్రచారంలో భాగంగా ఊర్లలోకి వెళ్ళినప్పుడు ప్రజలు మద్దతు పలుకుతున్నారు అని అన్నారు. శివన్నగూడ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీరు అందజేయడం, కొంగరకలాన్ వరకు మెట్రో లైన్ పోడిగింపు, జాపాల రంగాపూర్లో 200 ఎకరాలలో ఐటీఐ, పీజీ కళాశాలలు ఇవ్వాలని, మున్సిపాలిటీల అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని విన్నపించారు. ఇబ్రహీంపట్నం కి పెద్ద ఎత్తున సాఫ్ట్ వేర్ కంపెనీలు రావాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందనీ చెప్పారు. ముఖ్యమంత్రి కూడా ఈ విషయాలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపి కేశవరావు, మాజీ స్పీకర్ మధు సూదనాచారి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జెడ్పి చైర్మన్ తీగల అనిత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపిపి కృపేష్ నర్మదా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళా సోషల్ మీడియా పై ప్రత్యేక నజర్

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**





రాజన్న సిరిసిల్లా జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలి మంగళవారం రోజున ఇల్లంతకకుంట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల వేళ సోషల్ మీడియా వేదికగా వర్గాల మధ్య, వ్యక్తుల మధ్య అల్లర్లు సృష్టించే వారిపై,సోషల్ మీడియాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్ట్ లు పెట్టేవారిపై ప్రత్యేక నజర్ పెట్టాలని, అలా జరిగినట్లు అయితే పోస్ట్ చేసే వారిపై మరియు గ్రూప్ అడ్మిన్లపై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల క్రిటికల్, నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకొని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు అయిన ఇల్లంతకుంట, కందికట్కూరు, గాలిపెల్లి, అనాతరం, పెద్దలింగపూర్ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ ఏర్పాటు చేయవలసిన భద్రత చర్యలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రిటికల్ వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, ఎస్ఐ సుధాకర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం గ్రామం నుండి బీఎస్పీ లో భారీ చేరికలు





రామన్నపేట, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): ఓట్లు మాయి సీట్లు మాయి నినాదంతో బహుజన్ సమాజ్ పార్టీ లోకి సిరిపురం గ్రామస్తులు బహుజనుల ఐక్యత కోసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో నడవడానికి నడుస్తామని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. సిరిపురం గ్రామానికి చెందిన 30 మంది బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలెపాక అంజయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బీఎస్పీ పార్టీ లోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో గాదె రమేష్, గాదె కృష్ణ, గాదె వసంత్, మూటపురం శేఖర్, మూటపురం ప్రకాష్, గ్రామస్తులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు కాకి ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధ్యక్షులు గూనిరాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, మహిళా కార్యదర్శి బందెల అనిత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జక్కేపల్లి నుంచి 20 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



పాలేరు ప్రతినిధి, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం జక్కేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు కాంగ్రెస్లో చేరారు. ఖమ్మం రూరల్ సాయి గణేష్ నగర్ లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. యువకులు మరింత ఉత్సాహంతో మీ శీనన్న భారీ మెజారిటీ కోసం ప్రచారం చేయాలని కోరారు. జట్టి రామకృష్ణ, ఈగలపాటి రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో సీహెచ్.అనిల్, కమలాకర్, బాబు, మనోజ్, సాయి, మదన్, వెంకీ, చింటూ, తదితరులు ఉన్నారు.

# మోచి,టిఫిన్ సెంటర్లో పని చేస్తూ ఓటు అభ్యర్థన





రాజాపేట, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారంలో భాగంగా మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ మోచి, టిఫిన్ సెంటర్లో పనిచేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు గడ్డపై 50వేల మెజార్టీతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సట్టు తిరుమలేష్, నాయకులు ఎర్రగోకుల జస్వంత్ బెడిదే వీరేశం, భూపతి బాలరాజు, పాండవుల నరేందర్, గౌడ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**– విపుల్ కుమార్ పోలింగ్ కేంద్రాల పరిశీలన**

రాజపేట, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని కేంద్ర ఎన్నికల అబ్జర్వర్ ఐపీఎస్ అధికారి విపుల్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రఘునాథపురం, చల్లూరు, పాముకుంట, రాజాపేట గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి





సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యాత్మక గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పోలీసు అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు యాదాద్రి ఏసీపీ శివరాంరెడ్డి, యాదగిరి గుట్ట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ దామోదర్ యాదవ్, స్థానిక రాజపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి పోలీసు సిబ్బంది, ఆర్ఐ లు ఎండి సలీం, రమేష్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**– వికలాంగుల గౌరవ అధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి**



రాజాపేట, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): నేడు ఆలేరులో దొంతిరి శ్రీధర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరగబోయే నియోజవర్గ వికలాంగుల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి రాజాపేట మండల వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజాపేట మండల వికలాంగుల గౌరవాధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వికలాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

# నిరంతర శ్రామికురాలు సునీత "అమ్మ"ను గెలిపించండి

**– గొంగిడి హర్షిత రెడ్డి**





ఆలేరు, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మా అమ్మ సునీతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజాపేట మండలంలోని రఘునాథపురం లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చిన్న కూతురు గొంగిడి హర్షిత రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. రఘునాథపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తూ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలందరూ మరొకసారి అమ్మను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి మరింతగా సహకారం అందుతుందని కుటుంబాని కంటే ఎక్కువగా ఆలేరు ప్రజలకు సమయాన్ని కేటాయించి అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటున్న మా అమ్మ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కి అవకాశం ఇస్తేనే ఆలేరు అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ప్రచారమనంతరం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న గొంగిడి హర్షిత రెడ్డి మిగిలిన 15 రోజుల్లో ఎలాంటి ప్రణాళికతో ముందుకెల్లాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరు తామే స్వయంగా పోటీలో ఉన్నట్లుగా భావించి పని చేస్తేనే సత్ఫలితాలు వస్తాయని గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరియు పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి క్లుప్తంగా వివరిస్తూ ఓటు అభ్యర్థించాలని గ్రామంలోని యువత ఇదే ఉత్సాహం తో మిగిలిన 15 రోజులను సద్వినియోగం చేసుకోవాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మండల యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్



గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కటకం స్వామి, గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, సెక్రెటరీ బత్యం కనకరాజు, మాజీ సర్పంచ్లు గుర్రం సిద్ధిరాములు, రామిల్ల నరేందర్, పాల సంఘం చైర్మన్ బత్తిని పరుశరామ్, గ్రామ బూత్ ఇన్చార్జిలు కటకం వెంకటేశం, నల్ల అశోక్, కటకం చిన్న వెంకటేశం, చిన్న నరసింగరావు, బింగి పాండు, డీలర్ పోచయ్య, సీనియర్ నాయకులు బొద్దుల వెంకటేశం, ఇదునూరి ప్రభాకర్, భోగ రాజు, లోక శ్రీశైలం, రాసూరి నర్సయ్య, వార్డ్ మెంబర్లు పులి మనమ్మ, భాగ్యమ్మ, బొమ్మ నరేష్, బత్తెం బాలమణి, సిద్ది రాములు, బత్తెము అన్నపూర్ణ, కనకరాజు, కలకుంట్ల కరుణాకర్, తుంగ బాలరాజు, కలకుంట్ల రమేష్, యువజన నాయకులు కొమ్మగాని రాజు గౌడ్, పులి నవీన్, సీస శ్రీనివాస్, నీల మహేందర్, తుంగ అక్షయ్, మిట్ట కార్తిక్ గౌడ్, తండా వెంకటేష్, బత్యం నాగరాజు, పల్లె శివ గౌడ్, ఉచ్చేంతల కవీందర్, సంగిశెట్టి అనిల్, గొర్రెంకల ఉపేందర్, గొర్రెంకల సాయి, కర్రి కిషన్ కటకం పృథ్విరాజ్, ఇటిక్యాల క్రాంతి, బొట్టు వలబోజు, అఖిల్ బాను, కొన్నే భాను, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో.. కాల్వ కట్టలు?



నేరేడుచర్ల,:ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సంబంధించిన స్థలాల కబ్జా యథేచ్ఛగా సాగుతున్నా.. ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. తాజాగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో ఫత్తేపురం ఆర్–8 ఎత్తిపోతల పథకం పక్కన ఎడమ కాల్వ కట్ట స్థలాన్ని చదును చేసి, మడులుగా మార్చి సాగర్ ఎడమ కాల్వకు పైప్‌లైన్లు వేసి సాగుకు సిద్ధం చేశారు. ప్రభుత్వం సాగర్ ప్రధాన కాల్వతో పాటు మేజర్లకు బౌండరీలు గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని గతేడాది నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించిన విషయం విదితమే. దీనికి సంబంధించి కొన్నిచోట్ల మార్కింగ్ సైతం ఇచ్చారు. ఒకరిని చూసి ఒకరు కాస్త వెడల్పుగా ఉన్న చోట ఆక్రమణలు జరిపి వరి సాగు చేపడుతున్నారు. ఎడమ కాల్వకు ఇరువైపులా కట్టలతో పాటు కొన్ని చోట్ల విశాలంగా స్థలాలు వదిలారు. ఆ స్థలాలను వినియోగించేవారు చాలా చోట్ల ఆక్రమించడంతో కట్టల పరిధి సైతం తగ్గిపోతోంది. కాల్వ కట్టల వెంట నిల్వ ఉంచిన ఎత్తయిన మట్టి గుట్టలు కాస్తా కనుమరుగై పోతుండటంతో భవిష్యత్తులో కాల్వ కట్టలకు గండ్ల ముప్పు పెరగనుంది. ఇదే పంచాయతీ పరిధిలో సాగర్ కాల్వల నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన ప్లాంట్ స్థలాలు సైతం ఇప్పటికే ఆక్రమణల పాలయ్యాయి. మేడారం శివారులోనూ కాల్వ కట్టల ఆక్రమణ ఎక్కువగా ఉంది. జాన్‌పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్–3 కాల్వను నేరేడుచర్ల పట్టణంలో ఓ వైపు కట్ట రెండు, మూడు కిలోమీటర్ల మేర పూర్తిగా ఆక్రమించేశారు. దీనికి తోడు పట్టణవాసులు కాల్వలో వ్యర్థాలు పోస్తుండటంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మిర్యాలగూడ, హుజూర్‌నగర్ ప్రాంతాలలో కాల్వకట్టల ఆక్రమణలపై పలుసార్లు స్థానికులు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు. ఆక్రమణలకు గురవుతున్న స్థలాన్ని రెవెన్యూశాఖ హరితహారం, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం ఏడెకరాల వరకు గ్రామపంచాయతీకి అప్పగించింది. ఈ ఆక్రమణలను వారే నిలువరించాల్సి ఉంటుంది. సాగర్ ఎడమ కాల్వ స్థలాలను ఆక్రమిస్తున్న విషయం వాస్తవమే. ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇస్తే తప్ప వీటిని ఆపలేని పరిస్థితి. చాలా చోట్ల ఇప్పటికే కాల్వ స్థలాల ఆక్రమణలు జరిగాయి. ఫత్తేపురం వద్ద జరుగుతున్న ఆక్రమణలను నిలువరిస్తాం.

# చిరు వ్యాపారుల బతుకుల్లో ఆర్థిక వెలుగు



వనపర్తి, :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పురపాలికల్లోని వీధి వ్యాపారుల అభ్యున్నతికి పెద్దపీట వేయడంతో వారిలో భరోసా పెరిగింది. వేలకు వేల రూపాయల అద్దెలు, రూ.లక్షల్లో అడ్వాన్సులు చెల్లించలేక రహదారుల వెంట చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఆర్థికంగా మరింత చేయూతనిచ్చేందుకు కేంద్రం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటా యించింది. మూడేళ్ల క్రితం కొవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో రోజూ ఫుట్‌పాత్‌లపై కూర్చుని చిరు వ్యాపారాలు చేసుకునే వీధి వ్యాపారుల జీవితాలు ఒక్కసారిగా కుదేలయ్యాయి. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి వీధి వ్యాపారులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి స్వనిధి (ఆత్మనిర్భర్) పథకాన్ని ప్రవేశపెట్టి చేయూతనిచ్చింది. పట్టణ పేదల నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సర్వే చేయించి, అర్హులైన చిరు వ్యాపారులను గుర్తించి, వారికి గుర్తింపుపత్రాలిచ్చారు. ఎంపికచేసిన వారికి మొదటి, రెండో విడతల్లో రుణ సాయం అందించి ఆదుకుంది. వన పర్తి జిల్లాలోని అయిదు పురపాలక సంఘాల్లో కలిపి మొత్తం 6611 మంది వీధివ్యాపారులున్నట్టు గుర్తించి గుర్తింపుపత్రాలు ఇచ్చారు. వీరి ఉపాధిని మెరుగుపరిచేందుకు ఆత్మనిర్భర్ పథకం కింద మొదటి విడతగా రూ.10 వేలు అందించారు. డబ్బు తీసుకున్నవారు సకాలంలో చెల్లిస్తే రెండో విడతలో రూ.20 వేలు ఇచ్చారు. తాజాగా కేంద్ర ప్రభుత్వ ప్రకటనలో ఈ రుణపరిమితి రూ.లక్ష వరకు పెరగనుంది. ఆత్మనిర్భర్ పథకం కింద కూరగాయల వ్యాపారానికి రెండు విడతల రుణం తీసుకున్నా. మార్చి నుంచి రుణం పెంచి ఇస్తారని తెలిసింది. మేము కంతులు చెల్లించిన దాన్ని బట్టి రూ.లక్ష వరకు రుణమిస్తారని అంటున్నారు. అలాగైతే నా కూరగాయల దుకాణాన్ని మరింతగా విస్తరించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటా. కరోనా కాలంలో పండ్ల వ్యాపారం పూర్తిగా కుదేలై అప్పు పుట్టలేదు. దీంతో పురపాలిక ద్వారా రుణాలిస్తున్నారని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. రూ.10 వేల సాయం అందించారు. ఇచ్చిన రుణాన్ని చెల్లించేశా. మళ్లీ రుణం తీసుకుని వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటా. కేంద్రం అందించే ఆర్థిక సాయాన్ని వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి. దీన్ని కుటుంబ ప్రగతికి ఓ నిచ్చెనగా చేసుకొని, ఆర్థిక ప్రగతి దిశగా సాగాలి. ఏప్రిల్ నుంచి ఆరంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో రుణ పరిమితి రూ.లక్ష వరకూ పెరగనుంది. అందుకే చిరు వ్యాపారులు చక్కగా తమ వ్యాపారాభివృద్ధికి ఇప్పటినుంచే చక్కటి ప్రణాళిక వేసుకొని, నిధుల్ని సద్వినియోగం చేసుకోవాలి.

# గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి




**– బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తొట్ల స్వామి యాదవ్**

ఆలేర్ టౌన్, నవంబర్ 14(తీన్మార్ న్యూస్): ఆలేరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని కొలనుపాకలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ తోట్ల స్వామి యాదవ్ ప్రచారం నిర్వహించారు.

సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి జరగాలన్న, సంక్షేమం కొనసాగాలన్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలన్నారు. ఇంకా అభివృద్ధి జరగాలంటే సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పరిధి సంతోష్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, నాయకులు కరికే మల్లేష్, మధ్యల నరేష్, ఏదునూరి భాస్కర్, పుప్పాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లోనూ జనన, మరణ ధ్రువపత్రాలు

ధన్వాడ:జ నన, మరణ ధ్రువపత్రాల జారీలో ప్రస్తుతం మున్సిపాలిటీల్లో అమలు అవుతున్న విధానాన్ని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం విస్తరించింది. దరఖాస్తును మీ సేవ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలి. ఈ వివరాలను పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించుకున్నాక రికార్డుల్లో నమోదు చేసి ధ్రువపత్రం జారీ చేస్తారు. దీని ఆధారంగా మీ సేవ కేంద్రంలో పత్రాలు పొందవచ్చు. పారదర్శకతకు అవకాశం : చాలా మంది జనన, మరణ ధ్రువపత్రాలు అవసరం వచ్చినప్పుడే కార్యాలయాల చుట్టూ తిరుగుతారు. ఏళ్ల కిందట మరణించిన వ్యక్తుల ఆధారాల సేకరణ కష్టమవుతుంది.



# బోధనకు దూరం.. చదువులపై ప్రభావం



ఆసిఫాబాద్ :భాషా పండితులు తరగతులకు రాకపోవడంతో తెలుగు పాఠ్యాంశాలను సొంతంగానే చదువుకుంటున్న వాంకిడి జడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల వ్యవహారం పదో తరగతి విద్యార్థుల చదువులపై ప్రభావం చూపుతోంది. బోధనేతర పనుల్లో తలమునకలైన టీచర్లు తరగతులపై శ్రద్ధ పెట్టలేకపోతున్నారు. దీనికితోడు పదోన్నతుల ప్రక్రియలో తమకు తీరని అన్యాయం జరిగిందంటూ భాషా పండితులు 9, 10 తరగతుల బోధనకు స్వస్తి పలికారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులను సిద్ధం చేయాల్సిన సార్లు బదిలీల గోలలో పడి బోధనకు దూరం కావడంతో ఫలితాలపై ప్రభావం పడనుంది. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి ఉపాధ్యాయులు అదే ధ్యాసలో ఉన్నారు. కోరుకున్న చోటికి బదిలీ అవుతుందా? పదోన్నతి పరిస్థితి ఏంటీ? ముందెవరున్నారు? తర్వాత ఎవరున్నారు? వెబ్ ఆప్షన్లలో ఎక్కడి చూపించాలి. అన్న సమాలోచన చేస్తున్నారు. ఎలాగూ బదిలీ కాబోతున్నామన్న సంబరంలో కొందరు.. బదిలీ లేదు, పదోన్నతి రాదు అన్న నైరాశ్యంలో ఇంకొందరు తరగతి బోధనపై దృష్టి పెట్టలేక పోతున్నారు. జిల్లాలో చాలాచోట్ల పదో తరగతి సిలబస్ దాదాపు పూర్తయినప్పటికీ తుది పరీక్షలకు సిద్ధం చేయాల్సి ఉంది. ఇందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పునశ్చరణ తరగతులు నిర్వహించి ప్రతీవారం రివిజన్ టెస్టులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఏడాది 6670 మంది పదో తరగతి విద్యార్థులు ఏప్రిల్ 3 నుంచి పరీక్షలు రాయబోతున్నారు. తెలుగు, హిందీ, ఉర్దూ భాషా బోధకుల నిరసన సెగ ఆందోళన కలిగిస్తోంది. వీరంతా ఫిబ్రవరి 1 నుంచి 9, 10 తరగతుల బోధనను బహిష్కరించారు. ప్రధానోపాధ్యాయులకు, డీఈవోలకు వినతి పత్రాలు సమర్పించారు. జిల్లాలో తెలుగు, హిందీ, ఉర్దూ భాషా బోధకులు స్కూల్ అసిస్టెంట్లు పోను 186 పోస్టులకు 173 మంది పనిచేస్తున్నారు. వీరు జిల్లాలో 73 ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. భాషా స్కూల్ అసిస్టెంట్లు చాలాచోట్ల లేకపోవడంతో భాషా పండితులు 9, 10 తరగతులకు కూడా బోధిస్తున్నారు. తమ జాబ్‌చార్ట్ ప్రకారం 8వ తరగతి లోపే బోధన చేయాల్సి ఉన్నప్పటికీ విద్యాశాఖ తమతో ఉన్నత తరగతులు చెప్పిస్తోందని మొదటి నుంచి నిరసన వ్యక్తం చేస్తూ వచ్చారు. తమ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, పదోన్నత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత బదిలీ ప్రక్రియలోను విద్యాశాఖ తమకు మొండిచేయి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నత తరగతుల బోధనను బహిష్కరించారు.

# ఇక రిమ్స్‌లోనే క్యాన్సర్ చికిత్స

ఆదిలాబాద్ :క్యాన్సర్ బాధితులకు కీమోథెరపీ చికిత్సలు అందించేందుకు ఆదిలాబాద్ రిమ్స్‌లోనే రాష్ట్ర సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఎన్‌సీడీ(నాన్ కమ్యూనికేబుల్ డీసీజెస్) ఆధ్వర్యంలో రిమ్స్‌లో క్యాన్సర్ కేర్ కీమో థెరపీ(ప్రత్యేక వార్డు) కేంద్రాన్ని డీఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్, రిమ్స్ సంచాలకుడు రాథోడ్ జైసింగ్ కేటాయించారు. ఇన్నాళ్లు ఈ చికిత్స పొందటానికి బాధితులు హైదరాబాద్, నిజామాబాద్, మహారాష్ట్రకు వెళ్లాల్సి వచ్చేది. నిరుపేద బాధితులు వ్యయప్రయాసలకు గురయ్యే వారు. ప్రస్తుతం ఈ సమస్య తీరనుంది. జిల్లాలో క్యాన్సర్ బాధితులు దాదాపు 400కు పైగా ఉండవచ్చని వైద్య శాఖ వర్గాల అంచనా. వీరిలో పలువురు బాధితులకు ఈ చికిత్స అవసరం. చాలా మంది హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే, కిమ్స్ ఆసుపత్రులు లేదా మహారాష్ట్రలోని నాగపూర్, యావత్మల్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొందరు వారానికి ఒక సారి, మరి కొందరు రెండు, మూడు వారాలు, లేదా నెల రోజులకు ఒక సారి.. తీవ్రతను బట్టి చికిత్స పొందాల్సి ఉంటుంది. నిరుపేదలపై ఆర్థిక భారం పడుతోంది. గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎన్‌సీడీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఖమ్మం, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట ఆసుపత్రుల్లో క్యాన్సర్ కేర్ కీమో థెరపీ కేంద్రాలను ప్రారంభించనుంది. ఇందులో భాగంగా రిమ్స్‌లో ముందస్తుగా అయిదు పడకలతో ప్రత్యేక వార్డును కేటాయించారు. సుశిక్షితులైన సిబ్బందితో ఈ వార్డులో బాధితులకు వైద్యం అందించనున్నారు. ఇద్దరు స్టాఫ్‌నర్సులకు చికిత్స



అందించే విధానంపై హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే, కిమ్స్ ఆసుపత్రుల్లో శిక్షణ పూర్తి చేశారు. ఇప్పటికే ప్రత్యేక వైద్య నిపుణుడు ఒకరు స్థానికంగా ఒక బాధితునికి కీమో థెరపీ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ వార్డుకు ప్రత్యేకంగా ఇద్దరు స్టాఫ్‌నర్సులతో పాటు ఇద్దరు వైద్యులను సైతం నియమించనున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కీమో థెరపిస్టులు ఇద్దరు సీనియర్ రెసిడెన్స్ వైద్యులు ఉన్నారు. వీరికి మరింత శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తయ్యాక వార్డును ప్రారంభించనున్నారు. రిమ్స్‌లో ప్రత్యేక వార్డును కీమో థెరపీ అందించటానికి కేటాయించాం. స్థానికంగా అందుబాటులో ఉన్న సీనియర్ రెసిడెన్స్ వైద్యులకు శిక్షణ ఇప్పిస్తాం. అనంతరం ఈ వార్డులో ప్రారంభిస్తాం. బాధితులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన బాధలు ఉండవు. వైద్యులు సూచించిన మేరకు ఇక్కడ చికిత్సలు అందజేస్తారు.

# పేట' ఆసుపత్రికి మరిన్ని వసతులు

అశ్వారావుపేట : పేదల సంక్షేమం, అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా తెలంగాణా ప్రభుత్వం రూ.వేలకోట్లు ఖర్చు చేసి ఆసుపత్రుల్లో సకల సౌకర్యాలు కల్పిస్తుందని, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా నిరంతరం పాటుపడుతుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేట సామాజిక ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్, ఎన్‌సీడీ క్లినిక్, ఐటీడీఏ నిధులు రూ. 10లక్షలతో నిర్మించిన వెయిటింగ్ హాల్, ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణ అంతా కలియ తిరిగి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఆపరేషన్లకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా అవగాహన కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆసుపత్రి వైద్యులు, ఇతర అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం డీసీహెచ్ఎస్ రవిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ రాష్ట్రానికి చివరన ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలనే లక్ష్యంతో సీహెచ్‌సీలో వీటిని ఏర్పాటు చేయించటం జరిగిందన్నారు. అశ్వారావుపేట ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు అన్ని వసతులో వైద్యసేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ నిరంతరం పాడుపడుతున్నారని, రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయించటం, ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో అన్ని పరీక్షలు చేసి వైద్యం అందేలా చేస్తున్న ఘనత



ఒక్క సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుంచి కేసీఆర్ కిట్లు అందిస్తూ వారి ఆరోగ్యానికి నిరంతరం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణా ప్రభుత్వమన్నారు. ప్రజలు అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన అధునాతన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అశ్వారావుపేట ఆసుపత్రిని భవిష్యత్తులతో మరింత పెద్దదిగా చేసేందుకు అవసరమైన కృషిచేస్తానన్నారు. ఆసుపత్రిలో ఎటువంటి సదుపాయం కావాలన్నా కల్పించేందుకు పాటుపడతానని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, జడ్పీటీసీ వరలక్ష్మీ, దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, సర్పంచులు నార్లపాటి సుమతి, జోత్స్న, నారం రాజశేఖర్, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ, పుల్లారావు, ఆసుపత్రి సూపర్నెండెంట్ జయలక్ష్మీ, నాయకులు మోహనరెడ్డి, వెంకటేశ్వరరావు, ముబారక్, శ్రీను, మోహన్, సంపూర్ణ, రాములు పాల్గొన్నారు.

# సర్కారు బడికి తొలగనున్న కాసుల కష్టాలు



భద్రాచలం, : ఇకపై సర్కారీ బడులకు విద్యుత్ బిల్లుల కాసుల కష్టాలు తొలగనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో వేల రూపాయాలు విద్యుత్ బిల్లుల చెల్లింపులకే ఖర్చు చేస్తుండడం. ఇదే సమయంలో వేల రూపాయాల బకాయిలు పెండింగ్ పడటంతో ఇప్పటి వరకు విద్యుత్ సరఫరాలను సైతం ని లిపివేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ పరిస్థితులను అధిగమించేందుకు తెలం గాణ రాష్ట్ర పునరుద్దరణీయ ఇ?ంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్ కో), విద్యాశాఖ సంయుక్తంగా ఉన్నత పాఠశాలలో సౌర కాంతులు వెదజల్లేలా చర్య లు చేపడుతున్నాయి. ఈ క్రమంలో తొలి విడతలో భద్రాద్రి కొత్తగుడెం జిల్లాలో 39 పాఠశాలలు ఎంపిక కాగా ఆ పాఠశాలలో వాటి అవసరాలకు అనుగుణంగా రెండు నుంచి మూడు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లేట్‌లను అమరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ పాఠశాలలో నెట్‌మీటరింగ్ విధానాన్ని అమలు చేయనున్నారు. జిల్లాలో మన ఊరు-మన బడి కింది భద్రాచలంలోని నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తగుడెంలోని ఆనందఘని, హనుమాన్ నగర్ పాఠశాలలు ఎంపిక అయ్యాయి. వీటిలో తొలి పాఠశాలగా భద్రాచలం జడ్పీ హైస్కూల్‌ను ఎంపిక చేసి ఇప్పటికే సోలార్ ప్యానెల్స్‌ను అమర్చారు. దీని ద్వారా పాఠశాలలో దీపాలు, ఫ్యాన్‌లు, కంప్యూటర్‌లు, మోటార్‌లు నడవటానికి వినియోగించనున్నారు. కిలోవాట్ ఉత్పత్తికి అవసరమయ్యే సామాగ్రి, రక్షణ ఏర్పాటుకు సుమారు రూ. 80వేలు ఖర్చు అవుతుండగా ప్రభుత్వమే భరిస్తుంది. ఉత్పత్తైన అయిన విద్యుత్‌లో అవసరం మేరకు బడిలో వినియోగించుకొని అదనపు విద్యుత్‌ను గ్రిడ్ ద్వారా డిస్కమ్‌కు చేరేలా సాంకేతిక పరంగా చర్యలు తీసుకుంటారు.

## భాజపాతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

రెబ్బెన,: కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. రెబ్బెనలో భాజపా మండల అధ్యక్షుడు గోలెం తిరుపతి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తెలంగాణలో భాజపా జెండా ఎగరడం ఖాయమన్నారు. కేంద్రం నిధులతోనే గ్రామాలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతున్నట్లు వివరించారు.

అంతకుముందు తిర్యాణి మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భారాస వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణకుమారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అజ్మీరా ఆత్మరాం

# సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలు



ఆసిఫాబాద్, :కాగజ్‌నగర్‌లో సర్కారు భూములకు రక్షణ కరవైంది. రెవెన్యూ రికార్డుల్లోని లొసుగులను ఆసరాగా చేసుకొని అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతున్నారు. అధికారులు ఆలస్యంగా తేరుకొని హెచ్చరించినా వారు పద్ధతి మార్చుకోవడం లేదు. అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ స్థలాలను చేజిక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దశాబ్దాలుగా వివాదంలో ఉన్న భూములవి. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం.. ఓ సంఘం భవనాలు ఉన్న ప్రాంతంలో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జవహర్ నవోదయఅక్రమ నిర్మాణాలను తొలగించారు. తాజాగా మళ్లీ ఓ వ్యక్తి ఈ భూమిని చదును చేసి గోడలు కడుతుండటం చర్చనీయాంశంగా మారింది. కొంతకాలానికి పలువురు వ్యక్తులు అదే ప్రాంతంలో భవన నిర్మాణ పనులు చేయడం పరిపాటిగా మారింది. కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయం, మరోవైపు రెండు దేవాలయాలు, అగ్నిమాపక కార్యాలయం, ఓ సంఘం భవనాలు ఉన్న ప్రాంతంలో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఆనుకుని దాదాపు మూడు ఎకరాల్లో ప్రహరీ, భవన నిర్మాణ పనులు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై స్థానికులు పాలనాధికారికి గత సోమవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పూర్తిస్తాయిలో విచారణ జరిపి సర్కారు భూములకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో ఈజ్‌గాం వెళ్లే మార్గంలో 253 సర్వే నంబర్లలో 19 ఎకరాల భూమి ఉంది. ఇందులోనే పలు ప్రభుత్వ భవనాలు, ఆలయాలు, పూర్వపు నవోదయ పాఠశాల, మైదానం ఉంది. రెండు, మూడు సంవత్సరాల క్రితం సైతం ఈ భూముల్లో కొందరు వ్యక్తులు నిర్మాణాలకు యత్నించడంతో స్పందించిన అధికారులు స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం.. కొంతకాలానికి పలువురు వ్యక్తులు అదే ప్రాంతంలో భవన నిర్మాణ పనులు చేయడం పరిపాటిగా మారింది. కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయం, మరోవైపు రెండు దేవాలయాలు, అగ్నిమాపక కార్యాలయం, ఓ సంఘం భవనాలు ఉన్న ప్రాంతంలో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జవహర్ నవోదయఅక్రమ నిర్మాణాలను తొలగించారు. తాజాగా మళ్లీ ఓ వ్యక్తి ఈ భూమిని చదును చేసి గోడలు కడుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో గుంట, రెండు గుంటల నుంచి మూడు, సర్వే నంబర్‌కు సంబంధించిన 1954-55కు సంబంధించి ఖాస్రా- పహాణీ దస్త్రాలు లేవు. సరిగ్గా 252 సర్వే నంబర్ వరకు ఉన్నాయి. మిగతా దస్త్రాలేవీ లేవు. ఇదే కార్యాలయంలో 1964-65 సంవత్సరానికి మాత్రం ఖాస్రా పహాణీలో 253 సర్వే నంబర్‌లో భూమి పట్టాగా నమోదై ఉంది. 1954 సంవత్సరానికి సంబంధించిన దస్త్రాలు చూస్తే పట్టా, భూమా, ప్రభుత్వమా అనే విషయం స్పష్టమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం 253 సర్వే నంబర్‌లో డీఎస్ పెండింగ్‌లో ఉంది. వివాదాస్పదంగా ఉన్న ప్రాంతంలో ఎవరికీ ఈ భూమిపై సంపూర్ణ హక్కులు ఉండవు. అయినా రూ.కోట్ల విలువ చేసే స్థలంలో నిర్మాణాలు సాగుతుండటం పట్ల పలువురు విస్మయం చెందుతున్నారు.

# చిన్న పంచాయతీలకు ట్రాక్టర్ల కష్టాలు

బోథ్:- చిన్న పంచాయతీల్లో ఖర్చు అధికంగా ఉంటోంది. పంచాయతీల్లో చిన్న పాటి సమస్యల పరిష్కారానికి సైతం డబ్బులు వెచ్చించాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు తక్కువ కావడం, వీటికి ఎలాంటి ఆదాయ మార్గాలు లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితి జిల్లాలోని అన్ని చిన్న పంచాయతీల్లో ఉంది.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లు చిన్న పంచాయతీలకు భారంగా మారాయి. బ్యాంకుల ద్వారా తీసుకున్న ట్రాక్టర్లకు పంచాయతీలు ప్రతి నెలా కిస్తీల రూపంలో డబ్బులు చెల్లించాలి. అయితే చిన్న పంచాయతీలకు ఎలాంటి ఆదాయ మార్గాలు లేకపోవడంతో ప్రస్తుతం వారు కిస్తీలు చెల్లించలేని పరిస్థితి. ట్రాక్టర్లు తీసుకున్న పంచాయతీలకు బ్యాంకుల నుంచి నోటీసులు సైతం వచ్చే పరిస్థితులు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 18 మండలాలకుగాను 468 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో చిన్న పంచాయతీలు దాదాపు 200 ఉంటాయి. ప్రతి పల్లెలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచే ఉద్దేశంతో ట్రాక్టర్లను మంజూరు చేశారు. వీటి నిర్వహణ ఖర్చు మొత్తం పంచాయతీలే మోయాల్సి ఉంటుంది. ప్రతి నెలా ట్రాక్టర్ల కొనుగోలు కిస్తీలు, డీజిల్ వ్యయం, మరమ్మతులు, రహదారి పన్నులు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాల్సి రావటంతో చిన్న పంచాయతీల్లో వచ్చే నిధుల్లో ఎక్కువ శాతం వాటికే ఖర్చవుతున్నాయి. వాహనాల కొనుగోలు సమయంలో రహదారి పన్ను రద్దు చేయించాలని సర్పంచులు డిమాండ్ చేసినా ఫలితంలేదు. ఈ ఖర్చుల భారం నుంచి పంచాయతీలను గట్టెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని వారు కోరుతున్నారు. ఇప్పటికి ఆయా పంచాయతీల్లో విద్యుత్తు ఛార్జీల మోతతో అధిక డబ్బులను విద్యుత్తుకు చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. చిన్న పంచాయతీల్లో వసూలయ్యే ఏడాది ఇంటి పన్ను రెండు, మూడు నెలల కిస్తులకు కూడా సరిపోవడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటికి మిషన్ భగీరథ రావడంతో నీటి పన్నును పూర్తిగా రద్దు చేశారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే పల్లె ప్రగతి నిధులే



దిక్కవుతున్నాయి. పంచాయతీలకు గరిష్ఠంగా వచ్చే నిధులు ఏడాదికి రూ. 10 నుంచి రూ. 15 లక్షలు ఉంటుంది. వచ్చే నిధుల్లో ట్రాక్టర్ల కిస్తులు, మరమ్మతులు డీజిల్ కోసం ఏటా 6.50 లక్షల వరకు ఖర్చవుతున్న పరిస్థితి ఉంది. వచ్చే నిధుల్లో సగం వీటికే సరిపోతే అభివృద్ధి పనులను చేయడం ఎలా అన్న సందిగ్ధత నెలకొంది. పిప్పల్‌ధరి పంచాయతీని కొంతకాలంగా నిధుల కొరత వేధిస్తోంది. చిన్నపంచాయతీ కావడంతో ఆదాయంమార్గాలు లేక ఇబ్బందు లు ఎదురవుతున్నాయి. ఈ పంచాయతీకి ట్రాక్టర్ నిర్వహణ భారంగా మారింది. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాన్ని నెలల వారీగా తిరిగి చెల్లించలేక సతమతమవుతున్నారు. నెలల నుంచి సక్రమంగా కిస్తీలు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. జిల్లాలోని చిన్న పంచాయతీల్లో ఎదురవుతున్న సమస్య వాస్తవమే. పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. కొన్ని పంచాయతీల్లో ఇంటిపన్ను వసూలు చేస్తున్నాం. జనరల్‌ఫండ్ నిధులను సైతం ఉపయోగించి సమస్యను పరిష్కరిస్తాం. పంచాయతీలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారిస్తాం.

# ఉమ్మడి జిల్లా ఓటర్లు 20,68,232



ఖమ్మం: ఉమ్మడి జిల్లా తుది ఓటరు జాబితా ఖరారైంది. ఇరుజిల్లాల్లో మొత్తం 20,68,232మంది ఓటర్లుగా నమోదయ్యారు.వీరిలో ఖమ్మం జిల్లాలో 11,53,987మంది, భద్రాద్రి జిల్లాలో 9,14,245 మంది ఉన్నట్టు ఇరుజిల్లాల అధికారులు గురువారం వెల్లడించారు. ఖమ్మం జిల్లా ఓటరు తుది జాబితాను అదనపు కలెక్టర్ ఎన.మధుసూదన విడుదల చేశారు. కలెక్టరేట్‌లో రాజకీయపక్షాలతో సమావేశం నిర్వహించిన ఆయన మట్లాడుతూ..11,53,987మంది ఓటర్లలో 5,62,623 మంది పురుషులు, 5,91,290మంది మహిళలు, 74మంది థర్డ్‌జెండర్, 143మంది ఎనఆర్‌ఐలు, 680సర్వీస్ ఓటర్లు ఉన్నట్టు వివరించారు. 2023 ప్రత్యేక ఓటర్లజాబితా సవరణలో 37,193మందిని కొత్త ఓటర్లుగా చేర్చుకున్నామని, 8,027మందిని తొలగించామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాస్, బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, టీడీపీ, వైటీపీ నాయకులు జి.విద్యాసాగర్, సీహెచ కృష్ణచైతన్య, ఉపేంద్రసాహు, శింగు నరసింహారావు, ఆర్.ప్రకాష్, హుస్సేన, వడ్డె విజయ్, కృష్ణమోహన పాల్గొన్నారు. భద్రాద్రి జిల్లా ఓటర్ల తుది జాబి తాను కలెక్టర్ అనుదీప్ ప్రకటించారు. జిల్లాలో మొత్తం 9,14,245 మంది ఓటర్లు ఉండగా.. వారిలో4,46,797మంది పురుషులు, 4,67,414 మంది మహిళలు, థర్డ్‌జెండర్స్ 34 మంది ఉన్నారు. ఇక ఎన్నారైలు 42మంది, సర్వీస్ ఓటర్లు729 మంది ఉన్నారు. ఖమ్మం తుది ఓటరు జాబితా ఇదే:నియోజకవర్గం పోలింగ్ కేంద్రాలు పురుష మహిళ థర్డ్‌జెండర్ మొత్తం ఎనఆర్ఐ సర్వీసు ఓటర్లు-ఖమ్మం 341 14,88,30 159527 46 308403 69 74-పాలేరు 289 108554 1146366 2231965163-మధిర 268 102241 107698 6 209945 35 146-వైరా 252 90809 94024 7 184840 11 196-సత్తుపల్లి 289 112189 115405 9 227603 23 101-మొత్తం 1439 562623591290 74 1153987143 680-భద్రాద్రి జిల్లా నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు-నియోజకవర్గం మొత్తం ఓటర్లు పురుషులు మహిళలు థర్డ్‌జెండర్లు ఎన్‌ఆర్ఐ సర్వీస్‌ఓటర్లు-పినపాక 1,85,903 91,890 94,01214 202-ఇల్లెందు 2,08,151 1,02,512 1,05,638 1 6 265-కొత్తగూడెం 2,28,056 1,10,697 1,17,38 21 25 160-అశ్వారావుపేట 1,49,322 73,009 76,305 8 6 50-భద్రాచలం 1,42,813 68,689 74,121 3 1 52

# ఆశ్రయం బాగుంది.. ఆరోగ్యం పాడైట్కంది..!

కొత్తగూడెం :రాష్ట్రాల వారీగా ప్రజల సామాజిక ప్రగతికి సంబంధించిన వివరాలను ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి సమర్పించింది. ఈ నివేదికలో పోషకాహారం, ప్రాథమిక వైద్య సంరక్షణ, తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యక్తిగత భద్రత వంటి అంశాలను పొందుపరిచారు. జాతీయ సగటు వారీగా చూస్తే ఆశ్రయం విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలుముందువరుసలో ఉంటే..ఆరోగ్యపరంగా వెనుకబడ్డాయి. పోషకాహారం సగానికి పైగా ప్రజలకు అందుబాటులో లేదు. గర్భిణులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రసూతి సంరక్షణ, రక్తహీనత ఉన్న మహిళలు, పిల్లలో రక్తహీనత వ్యాప్తి, బరువు తక్కువ చిన్నారులు, పిల్లలకు అందుతున్న ఆహారం, ఆయా కుటుంబ పరిస్థితులతో కుంగిన పిల్లలు, ప్రతి లక్ష జనాభాకు ఆరోగ్య కేంద్రాలు, స్త్రీ, పురుషుల్లో అధిక రక్తం, చక్కెర స్థాయి



లను చేర్చారు.నివాసాల్లో తాగునీటి వసతి, కుళాయి కనెక్షన్లు, మంచిస్థితిలో ఉన్న గృహాలు, స్వచ్ఛమైన ఇంధనంతో పాటు విద్యుత్తు వినియోగం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. వ్యక్తిగత భద్రతలో భాగంగా హత్యలు, హింసాత్మక నేరాలు, సైబర్ క్రైం, పిల్లలపై దాడులు, రోడ్డు ప్రమాదాల్లో మరణాలు, మహిళలపై నేరాలు ఉన్నాయి.

# తెరపైకి శివారు కాలనీల అభివృద్ధి

కరీంనగర్ :భగత్‌నగర్ విఘ్నేశ్వరకాలనీ రోడ్డు నెం.3లో నాలుగేళ్ల కిందట రోడ్డు పనులు చేస్తామంటూ తవ్వి వదిలేశారు. తీరా పనులు చేయకపోగా కాలనీవాసులే ఎవరికీ వారు మొరం పోసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. దుమ్మూ, ధూళితో ఇబ్బందులు పడుతుండగా కనీసం ఇప్పుడైనా పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. గత నాలుగైదు ఏళ్లుగా నిధులు మంజూరు కావడంలేదనే సాకుగా చూపించి ప్రారంభించకుండా వదిలేసిన అభివృద్ధి పనులకు మోక్షం కలగనుంది. టెండర్లు దక్కించుకొని పాత ధరలతో గిట్టుబాటు కాదనే కారణాలతో మొండికేసిన వాటిని రద్దు చేసి తాజాగా మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించారు. కరీంనగర్ నగర పాలక సంస్థకు ముఖ్యమంత్రి హామీతో కనీస సౌకర్యాలు కల్పించుకోవడానికి ప్రత్యేక నిధులు కేటాయించారు. మొత్తం మూడు విడతలుగా రూ.347.23 కోట్లు నగరానికి మంజూరయ్యాయి. మొదటి విడత మార్చి 2017లో రూ.100 కోట్లు, రెండో విడత డిసెంబరు 2017లో రూ.147.23 కోట్లు, సెప్టెంబరు 2018లో మూడో విడతలో రూ.100 కోట్లు కేటాయించారు. ఆ సమయంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులే కనిపించ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రెండున్నర ఏళ్లు ఎక్కడ చూసినా అభివృద్ధి పనులే కనిపించాయి. అత్యధిక ప్రాంతాల్లో సీసీ, తారు రోడ్లు, మురుగునీటి కాల్వలు, లింకు రోడ్లు, సీసీ కెమెరాలు, తాగునీటి పైపులైన్లు, సామాజిక భవన నిర్మాణాలు, శ్మశానవాటికల అభివృద్ధి, కూడళ్ల సుందరీకరణ, పార్కుల పనులు వంటివి చేపట్టారు. ఆ సమయంలో ఏళ్ల తరబడి నలుగుతున్న సమస్యలు కూడా పరిష్కారమయ్యాయి. అప్పుడూ చేపట్టిన పనులతో కొన్ని ప్రాంతాల రూపురేఖలే మారిపోయాయి. మూడు విడతలుగా మంజూరైన అభివృద్ధి పనుల్లో అత్యధిక శాతం పూర్తి చేయగా అందులో కొన్నింటిని ప్రారంభించకుండా వదిలేశారు. ముందు చేపట్టిన వాటికి బిల్లులు సకాలంలో రాకపోవడంతో



టెండర్లు దక్కించుకున్న వారు సైతం మొదలు పెట్టలేదు. ప్రారంభించిన చోట రోడ్లు, కాల్వలు తవ్వి పూర్తి చేయకుండా ఏళ్లుగా వదిలేశారు. సీఎంఏ నిధుల కింద టెండర్లు దక్కించుకొని అభివృద్ధి పనులు చేయకుండా వదిలేసిన వాటిని రద్దు చేయాలని నిర్ణయించారు. పాత ధరలతో టెండర్లు పిలవడంతో గుత్తేదారులు సైతం ఆసక్తి చూపడం లేదంటున్నారు. అయితే పలుచోట్ల స్మార్ట్‌సిటీ, ఇతర నిధులతో అందుల్లోని సగం మేర పూర్తయ్యాయి. మిగతా కొన్ని పెండింగ్ పనులతోపాటు కొత్తగా శివారు కాలనీలను ఇందుల్లో పిలిచే ఆలోచనలో ఉన్నారు. రూ.347.23 కోట్లలో రూ.109కోట్లు మిగిలినట్లు సమాచారం. కొత్త ఎస్ఆర్ఆర్ ధరల ఆధారంగావీటికి టెండర్లు పిలిచి పూర్తి చేయాలని భావిస్తున్నారు. సీఎంఏ నిధుల కింద టెండర్లు దక్కించుకొని అసంపూర్తిగా చేపట్టిన అభివృద్ధి పనులను ఇందులో పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరముంది.

# నత్తనడకన భూసేకరణ ప్రక్రియ

## రూ.280 కోట్లు మంజూరైతేనే ప్రధాన కాలువ పనులు ముందుకు..

ఖమ్మ:ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో సుమారు 7 లక్షల ఎకరాల బీడు భూములకు సాగు నీరందించే సీతా రామ ప్రాజెక్టులో ప్రధానమైన పాలేరు లింకు కాలువ తవ్వకానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. టెండర్ల ప్రక్రియ ముగించి గుత్తేదారులను ఖరారు చేసి రెండేళ్లు దాటినా కాలువ తవ్వకం పనులు పూర్తిస్థాయిలో మొదలుకాలేదు. సేకరించిన భూమికి సంబంధించి రైతులకు పరిహారం చెల్లించేందుకు మూడేళ్లగా నిధులు విడుదల కావటం లేదు. రైతుబంధు డబ్బులూ రాకపోవటంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. నష్ట పరిహారం ఇప్పించాలంటూ ఇటీవల ఖమ్మంలోని నీటిపారుదల శాఖ సీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తాజాగా అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సీతారామా ప్రాజెక్టుకు అరకొరగా నిధులు కేటాయించారు. దీంతో ఈ ఏడాదీ రైతులకు పరిహారం సొమ్ము పంపిణీ అనుమానంగా మారింది. పరిహారం చెల్లించకుండా ఆ భూముల్లో కాలువ తవ్వకం పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గోదావరి నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ప్రధాన కాలువ తవ్వకం పనులు చేపట్టారు. అశ్వాపురం, బూర్గంపాడు, పాల్వంచ, ముల్కలపల్లి, దమ్మపేట, సత్తుపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు మండలం వరకు ప్రధాన కాలువ తవ్వకం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. జూలూరుపాడు మండలం పాపకొల్లు నుంచి పాలేరు లింకు కాలువ మొదలవుతుంది. ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి మండలం మీదుగా మహబూబాబాద్ జిల్లాలోకి



ప్రవేశిస్తుంది. గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాల గుండా మళ్లీ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోకి వస్తుంది. దీన్ని కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్‌కు అనుసంధానిస్తారు. ప్రధాన కాలువ తవ్వకానికి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో 2605.46 ఎకరాల పట్టా భూములు సేకరించాల్సి ఉంది. ఇందులో 2416.22 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియ పూర్తి చేసి అవార్డు పాస్ చేశారు. ఇందులో కేవలం 757.43 ఎకరాలకు మాత్రమే రైతులకు రూ.124.41 కోట్లు పరిహారం చెల్లించారు. అవార్డు జారీ చేసిన భూమికి ఇంకా రూ.251.79 కోట్లు రైతులకు చెల్లించి, భూమి స్వాధీనపరచుకొని గుత్తేదారులకు అప్పగిస్తే పనులు ప్రారంభిస్తారు. ఇప్పటి వరకు పరిహారం చెల్లించి స్వాధీనం చేసుకున్న భూమి ఒక ప్రాంతంలో లేదు. అక్కడక్కడ ఉన్నందున క్రమ పద్ధతిలో పనులు చేయలేకపోతున్నారు. పాలేరు లింకు కాలువ తవ్వకం పనులు 4 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు నిర్వహించి, గుత్తేదారులను ఖరారు చేశారు. అయినా భూసేకరణ ప్రక్రియ పూర్తి కానందున పనులు అక్కడక్కడా చేపట్టారు. పూర్తిస్థాయి భూసేకరణకు ఇంకా రూ.280 కోట్లు కావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# పుష్కర వేడుక.. ఏర్పాట్లు ఘనంగా..



భద్రాచలం : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు శ్రీరామనవమి– పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఏర్పాట్లకు రూ.2.50 కోట్లకు పైగా వెచ్చించే అవకాశముంది. ఇప్పటికే కొన్ని ముఖ్యమైన పనులకు రూ.1.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున ఇక్కడ రూ.4.70 కోట్లతో కుటీరం నిర్మించారు. ఇందులో 32 గదులతో పాటు ఓ ఫంక్షన్ హాల్ ఉంది. శ్రీరామనవమికి ముందే దీన్ని తితిదే నుంచి స్వాధీనపరచుకోవాలని ఆలయాధికారులు భావిస్తున్నారు. కుటీరంలో 32 ఏసీలు అమర్చనున్నారు. ఈ పండగకు ముఖ్యమంత్రి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకొచ్చే సంప్రదాయం కొనసాగుతోంది. సీఎంకు కేటాయించే సెక్టార్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఉక్కపోత సమస్య ఉత్పన్నం కాకుండా 50 టన్నుల సామర్థ్యం కలిగిన ఏసీని ఉపయోగించాలని తీర్మానించారు. 20 వేల మంది టిక్కెట్ల ద్వారా ప్రవేశం పొందనుండగా 15 వేల మందికి ఉచిత గ్యాలరీ ఉంది. వీరికి తాగునీటి ప్యాకెట్లతో పాటు 70 కూలర్లు, 250 ఫ్యాన్లను అధికారులు అందుబాటులో ఉంచనున్నారు. సెక్టార్‌లో దూరంగా కూర్చున్న వారికి దేవుడి పూజ కనిపించేందుకు ఇంతకుముందు మండపంలో టీవీలు అమర్చేవారు. ఈసారి వీటి స్థానంలో 35 ఎల్ఈడీ తెరలు ఉపయోగించనున్నారు. నేలపై పచ్చిగడ్డిని పెంచడంతో పాటు అన్ని దారుల్లో కార్పెట్లు పరచనున్నారు. 35 సీసీ కెమెరాలను కల్యాణ మండపం వద్ద బిగించాలని యోచిస్తున్నారు. కల్యాణ మండపం గోపురంతో పాటు లిఫ్ట్‌కు పంచ రంగులు అద్దనున్నారు. దుమ్ముగూడెం మండలం పర్ణశాల రామాలయంలో సౌకర్యాలు కల్పించనున్నారు. శిల్ప కళా విగ్రహాలకు రంగులద్దుతారు. విద్యుద్దీపాలు, పుష్పాలంకరణకు రూ.20 లక్షలకు పైగా కేటాయించారు. చలువ పందిరి నిర్మాణాలతో పాటు క్యూలైన్ల ఏర్పాటుకు ప్రాధాన్యమివ్వనున్నారు. 15 చోట్ల ప్రసాదాలు, 60 చోట్ల తలంబ్రాల పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. రెండుచోట్ల తాత్కాలిక యాగశాలలు నిర్మిస్తారు. మరమ్మతులకు గురైన కాటేజీలను బాగుచేయించడంతో పాటు అన్నదాన సత్రానికి అదనపు సొబగులు దిద్దాలని ప్రతిపాదించారు. మణుగూరు క్రాస్‌రోడ్డు, బూర్గంపాడు క్రాస్‌రోడ్డు, బంజర క్రాస్‌రోడ్డు, భద్రాచలం గోదావరి వంతెన, కరకట్ట, చర్లరోడ్డు, కూనవరంరోడ్డు, సూపర్ బజార్, స్టేడియం, పర్ణశాల వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటుచేసి భక్తులను ఆహ్వానించాలని నిర్ణయించారు. గోడపత్రికలు, ఆహ్వాన పత్రికలు ముద్రించాల్సి ఉంది.

# వసతుల కరవు.. వెతలకు నెలవు



జహీరాబాద్, ఝరాసంగం: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రం.. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భారీగా భక్తులు తరలివస్తుంటారు. నిత్య పూజలతో పాటు సందర్భానుసారంగా వేడుకలు నిర్వహిస్తుంటారు. మరోవైపు ఆదాయం పెరుగుతోంది. అయినా సరైన వసతుల కల్పనలో నిర్వాహకులు విఫలం కావడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇది సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని కేతకిలోని సంగమేశ్వర స్వామి ఆలయం పరిస్థితి. జహీరాబాద్‌కు 17 కి.మీ. దూరంలో ఉన్న ఝరాసంగంలో వెలిసిన శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో శాశ్వత సౌకర్యాల కల్పనకు మూడేళ్ల కిందట బృహత్ ప్రణాళిక రూపొందించారు. రూ.13 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదించారు. అవి ఇంతవరకు మంజూరు కాకపోవడంతో అభివృద్ధికి అడుగులు పడకపోవడం గమనార్హం. దీనికితోడు ఈ సారి శివరాత్రి జాతరకు నామమాత్ర ఏర్పాట్లతోనే సర్దుబాటు చేస్తున్నారు. దక్షిణ కాశీగా పిలుచుకునే ఈ క్షేత్రానికి ప్రతి ఆది, సోమవారాలతో పాటు అమావాస్య, దసరా, ఇతర పర్వదినాల సమయాల్లో భక్తులు భారీగా తరలివస్తుంటారు. ఏటా మహాశివరాత్రి సందర్భంగా వారం రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. హుండీ కానుకలు, ఆర్జిత పూజలు, వివిధ రూపాల్లో ఆదాయం సమకూరుతోంది. ఏడాదికి సుమారు రూ.2.50 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. ఇంత ఆదాయం వస్తున్నా సౌకర్యాలు మాత్రం కరవయ్యాయి. దీనిపై అధికారులు దృష్టిసారించకపోవడంతో ఇక్కడికొచ్చే భక్తులు నానాపాట్లు పడుతున్నారు. ఇరుకు ప్రదేశంలో భక్తులు అవస్థలు పడుతున్నారు. సరిపడా సత్రాలు లేకపోవడంతో బస చేసేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. తాగునీరు సరిగా అందని పరిస్థితి. శౌచాలయాలు కరవయ్యాయి. వాహనాలు నిలిపేందుకు సరైన స్థలం లేదు. గుండంలో స్నానాలు ఆచరించే మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తగిన ఏర్పాట్లు లేకపోవడం గమనార్హం. ఆలయానికి ఆనుకుని ఉన్న పెద్ద వాగు వద్ద పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది. చుట్టూ చెత్తాచెదారం కనిపిస్తోంది. దర్శనానికి వెళ్లేందుకు క్యూలైన్లు సైతం సరిగా లేవు. ఈ నెల 18న మహాశివరాత్రి జాతర మొదలై 5 రోజుల పాటు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై రెండు రోజుల క్రితం పాలనాధికారి డాక్టర్ శరత్, ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు సమక్షంలో సమీక్ష నిర్వహించారు. వేడుకలు సమీపిస్తుండటంతో ఇకనైనా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో

# జనరిక్ దుకాణాల ఏర్పాటు

మిర్యాలగూడ,:నిరుపేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు తక్కువ ధరలకే లభించే జనరిక్ మందుల దుకాణాలను మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మహిళా సంఘాలకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది. మహిళల ఉపాధి కల్పనకు స్త్రీనిధి ద్వారా పలు పథకాలు రూపొందిస్తున్న ప్రభుత్వం.. జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా రుణాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఒక్కొక్కరికి రూ.3 లక్షల రుణం అందించి వారు జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా చూడనున్నారు. రుణాలు మంజూరు చేసేందుకు స్త్రీనిధి నిబంధనలను సడలించారు. స్వయం సహాయ సంఘాల మహిళలకే కాకుండా వారి కుటుంబ సభ్యులు, బంధువులు మందుల దుకాణాల ఏర్పాటుకు వీలు కల్పించారు. దేశంలో జనరిక్ మందులకు ప్రస్తుతం ఆదరణ పెరుగుతుండగా.. తక్కువ ధరలకు లభించే ఈ మందులు కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఓ వైపు మహిళలకు ఉపాధి కల్పించటంతో పాటుగా మందులను ప్రజలకు అందుబాటులో ఉంచేలా విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మెప్మా, స్త్రీనిధి అధికారులు పట్టణాల్లో అర్హులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. మహిళా సంఘాల సభ్యులకు మొదటి ప్రాధాన్యం. ఒకవేళ అర్హులు లేకపోతే వారి కుటుంబ సభ్యులు, బంధువుల, స్నేహితులతో దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు సభ్యులకు రుణాలు అందిస్తారు. డీఫార్మసీ, బీఫార్మసీ, ఎంఫార్మసీ ధ్రువీకరణ పత్రం కలిగి



ఉన్నవారికి అవకాశం కల్పిస్తారు. దుకాణం ఏర్పాటు చేసుకునే వారు కనీసం 120 గజాల స్థలాన్ని చూపించాలి. ఇప్పటికే అల్లోపతి మందుల దుకాణం ఉంటే అదనంగా జనరిక్ మందుల దుకాణం ఏర్పాటుకు రుణం పొందొచ్చు. అర్హత, ఆసక్తి ఉన్న వారందరికీ రుణాలు అందజేస్తారు. ఇప్పటి వరకు స్త్రీనిధి రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లింపులు జరిపిన వారు, ఎలాంటి ఆరోపణలు లేని వారు జనరిక్ దుకాణాలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించనున్నారు. స్త్రీనిధి ద్వారా అర్హులైన వారికి జనరిక్ దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. రుణాలు సక్రమంగా చెల్లింపులు జరిపి, నిర్ణీత పొదుపులు కలిగి సరైన విద్యార్హతలు ఉన్నవారిని గుర్తించి మందుల దుకాణాలకు అవకాశం కల్పిస్తాం. మహిళలు ఉపాధి పొందేందుకు మంచి అవకాశం.

## అప్రకటిత విద్యుత్తు కోత..

# అన్నదాతల ఆందోళన బాట

కనగల్ :బోర్లు, బావుల్లో సమృద్ధిగా నీళ్లున్నా.. గంటల కొద్దీ విద్యుత్తు కోతల వల్ల నీరందక పంటలు ఎండిపోతున్నాయి. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకొన్నా.. క్షేత్రస్థాయిలో పది గంటలు కూడా విద్యుత్తు సరఫరా కావట్లేదు. కనగల్ మండల వ్యాప్తంగా పగటిపూట గంటన్నర మాత్రమే విద్యుత్తు సరఫరా కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.కనగల్ మండలంలో 132కేవీ ఉప కేంద్రం ఒకటి, 33కేవీ విద్యుత్తు ఉపకేంద్రాలు ఏడు ఉన్నాయి. మండలంలో ఈ యాసంగిలో 31వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. అందులో ఏఎమ్మార్పీ నీటితో చాలా వరకు సాగవు తుంది. కాల్వల వెంబడి భూములు ఉన్న రైతులు విద్యుత్తు మోటార్లు బిగించుకుని పైపుల ద్వారా పంట లకు నీటిని మళ్లిస్తున్నారు. కాల్వల చివరి భూములకు, ఎగువ ప్రాంతాల్లోని రైతులు బోరు మోటార్లపై ఆధారపడి సాగు చేస్తున్నారు. ఏడాది కాలంగా ఉదయం పూట 12గంటలు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేసిన అధికారులు గత పదిహేను రోజులుగా పగలు రాత్రి కలిపి కేవలం 10 గంటల పాటు కూడా సరఫరా చేయడం లేదు. మండల వ్యాప్తంగా గురువారం పగటిపూట కేవలం గంటన్నర మాత్రమే విద్యుత్తు సరఫరా చేశారు. కరెంట్ వచ్చిందని రైతులు మోటార్ వేయగానే.. మొదటి మడిలో సగం నీరు చేరడంతో ఇంతలో మళ్లీ సరఫరా నిల్చిపోతోంది. మళ్లీ కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. అప్రకటిత కోతల కారణంగా నీళ్లు పారిన మడే మళ్లీ పారడంతో నీళ్లు కిందికి దిగక పొలాలు నెర్రెలు బారుతున్నాయి. మంచినీళ్లబావి, చర్లగౌరారం, దర్వేశిపురం, చిన్నమాదారం, చెట్లచెన్నారం, తదితర గ్రామాల్లో నీళ్లు లేక వరి పొలాలు నెర్రలు బాచాయి. మరో రెండు మూడు రోజుల పాటు నీళ్లు అందించకపోతే పొలాలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.



బత్తాయి, నిమ్మ, చెరుకు, కూరగాయల సాగుకు కూడా నీరందడంలేదు. దీంతో కాత దశలో ఉన్న పంటలు పూత పిందే రాలిపోతుంది. చెట్లు వడబడుతున్నాయి. విద్యుతు సరఫరా సమయపాలన లేకపోవడంతో రైతులకు కోత వేళలు తెలియడంలేదు. విద్యుత్తు ఉపకేంద్రాల వరకు త్రీఫేజ్‌ను సరఫరా అవుతున్నా.. కేవలం గృహ అవసరాలకు మాత్రమే ఇస్తున్నారు. విద్యుత్తు సరఫరా లేకపోవడంతో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తప్పడంలేదు. అప్రకటిత విద్యుత్తు కోతలను నిరసిస్తూ రైతులు, రైతుసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం అవుతున్నారు. నేను కౌలుకు తీసుకున్న భూమిలో రెండు ఎకరాల్లో వరి, మరో రెండు ఎకరాల నిమ్మ సాగు చేశా. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉంది. నీరు చాలా అవసరం ఉంది. నీరందకపోవడంతో పొట్ట దశలోనే నెర్రలు బారింది. దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బావి వద్ద ఉన్నా.. కనీసం పది చెట్లకు కూడా నీళ్లు పెట్టలేకపోతున్నా. రేయింబవళ్లు బావివద్దనే ఉండాల్సి వస్తుంది.

# నీటి ఎద్దడిపై దృష్టి పెట్టని అధికారులు

మహబూబ్‌నగర్: పాలమూరు జిల్లాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా వేసవి ముందస్తు జాగ్రత్తలపై అధికారులు దృష్టి సారించడం లేదు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ఉండటంతో.. ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం లేదు. ఏటా వేసవి ప్రారంభం నుంచే చాలాచోట్ల మంచినీటి ఎద్దడి నెలకొం టోంది. ఈసారి జలాశయాల్లో నీరు తగ్గితే తాగునీటికి కటకటే. వేసవిలో సమస్య ఉత్పన్నమైతే అవలంబించే కార్యాచరణపై 'ప్రత్యేక వేసవి ప్రణాళికలు' రూపొందించాలి. ఉమ్మడి జిల్లాలో మొత్తం ఎన్ని బోర్లు ఉన్నాయి? చేతిపంపుల వివరాలు? బావుల లభ్యత? అందుబాటులో ఉన్న ట్యాంకర్లు? వంటి సమాచారం సేకరించి పెట్టుకోవాలి. మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. మిషన్ భగీరథ నీళ్లు ఉన్నందున అధికారులు ఈ ఏడాది ప్రత్యేక ప్రణాళిక అంటూ ఏమీ లేదంటున్నారు. వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడితే పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా ప్రజలు అవస్థలు పడే అవకాశం ఉంటుంది. నారాయణపేట జిల్లాలోని పలు మండలాలకు సత్యసాయి పథకం ద్వారా తాగునీటిని అందించేవారు. మిషన్ భగీరథ వచ్చిన తర్వాత మల్లేపల్లి, తిప్రాస్‌పల్లి, సింగారం, బసిరెడ్డిపల్లి, సింగారంలోని పంపులు మూలకు పడ్డాయి. కొన్నిచోట్ల మోటార్లను పూర్తిగా తీసేశారు. నీటి ఎద్దడి ఏర్పడితే అప్పటికప్పుడు మరమ్మతులు చేయాలంటే కష్టమే. మహబూబ్‌నగర్ జిల్లాలోనూ గ్రామాలు, పట్టణాల్లో బోర్లు, చేతిపంపులు పని చేయడం లేదు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట, కొల్లాపూర్ అటవీ ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికీ ఈ ప్రాంతాల్లో తాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేవు. వనపర్తి జిల్లా రామన్‌పాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, ఆత్మకూరు, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, వనపర్తిలకు నీటి సరఫరాకు ఆస్కారం ఉంది. దీని పరిధిలోని ట్యాంకులు, పైపులైన్లు ధ్వంసం, లీకేజీలు వంటి వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంటుంది. జోగులాంబ గద్వాల జిల్లాలోనూ గట్టు, కేటీదొడ్డి, గద్వాల, మల్దకల్ ప్రాంతాల్లో నీటి ఎద్దడి పొంచి ఉంది.

# అభివృద్ధి పనులు చేస్తే.. అప్పు మిగిలె!

కొత్తకోట:ఎంతో ఆశతో పాలనా పగ్గాలు చేపట్టిన గ్రామ ప్రథమ పౌరులు నిధులు లేక అష్టకష్టాలు పడుతున్నారు. నాలుగేళ్లుగా గ్రామ పంచాయతీలను ఎలాగో లాక్కొచ్చిన వీరు ప్రస్తుతం అప్పుల పాలై నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటుచేసిన చిన్న పంచాయతీలు నిధులు లేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. సుమారు 500 జనాభా ఉన్న అనుబంధ గ్రామాలను పంచాయతీలుగా మార్చిన ప్రభుత్వం వాటికి చాలినన్ని నిధులు అందించకపోవడంతో సర్పంచులు అయోమయంలో పడిపోయారు. నిధులు రాకపోతాయా అన్న ధీమాతో అప్పులు చేసి, పలు పనులు చేయించిన సర్పంచులకు నిరాశే ఎదురైంది. వారి ఖాతాలను 'ఫ్రీజ్'చేశారు. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలుండగా, వాటిలో 79 కొత్తవి. కాగా 500 లోపు జనాభా ఉన్న గ్రామాలు 40కి పైగానే ఉన్నాయి. వీటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2011 జనాభా ప్రాతిపదికన నిధులు అందజేయాల్సి ఉంది. వీటితో రహదారులు, మురుగుకాల్వల నిర్మాణం సాధ్యం కావడం లేదు. 14వ ఆర్థిక సంఘ నిధులు వినియోగించి కొనుగోలుచేసిన ట్రాక్టర్లు పారిశుద్ధ్య విభాగంలో సేవలు అందిస్తున్నా.. వాటిని మూలన పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని ఓ సర్పంచి ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు, వీధి లైట్లు, విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సి రావడంతో ప్రతి నెల రూ.40 వేలకు పైగానే ఖర్చులు ఉంటున్నాయన్నారు. కాగా గత 10 నెలలుగా పంచాయతీ ఖాతాలు ఖాళీగా ఉంటున్నాయని, నిధులు అందులో జమకాక పోవడంతో జీతాలకు అప్పులు చేయాల్సి వస్తోందని సర్పంచులు వాపోతున్నారు.

# సమయపాలన లేని విద్యుత్తు సరఫరా



కోనరావుపేట: ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో భూగర్భ జలాలు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో రైతులు యాసంగిలో వరి నాట్లు వేశారు. ప్రారంభంలో వ్యవసాయ సాగుకు సరిపడా విద్యుత్తు సరఫరా చేయటంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పూర్తిస్థాయిలో వరి పంట సాగు చేశారు. అయితే కొద్ది రోజులుగా సమయపాలన లేని అరకొర విద్యుత్తు సరఫరాతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. రాత్రినక, పగలనక పంట పొలాల వద్దనే నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. బోరు, వ్యవసాయ బావుల్లో నీరున్నా విద్యుత్తు సమస్యతో పంట పొలాలకు నీరందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో యాసంగి సీజన్‌లో సుమారు 1.70 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ, బోరుబావుల కింద వరిసాగు చేస్తుంటారు. భూగర్భ జలాలు పుష్కలంగా ఉండటంతో వర్షాకాలంతో పోలిస్తే యాసంగిలో 20 వేల ఎకరాలకు పైగా అధికంగా వరి సాగు చేశారు. వర్షాకాలంలో సాగు చేసిన పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు చేతికందడంతో వాటిని తొలగించి వరినాట్లు వేశారు. నాట్లు పూర్తి కాగా పంట ఎదుగుదల, పొట్ట దశల్లో ఉంది. ఈ ఏడాది వరి పంటకు ఆరంభంలోనే మొగిపురుగు, చీడపీడల బెడద తీవ్రమైంది. పంటల సస్యరక్షణకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పుడిప్పుడే వరి పంట చీడపీడల నుంచి బయటపడుతోంది. ప్రస్తుతం అన్నదాతను విద్యుత్తు సమస్య వేధిస్తోంది. గత కొన్ని రోజులుగా సమయపాలన లేని అరకొర విద్యుత్తు సరఫరాతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్తు సరఫరాకు కచ్చితమైన సమయం లేదు. దీంతో కర్షకులు పంట పొలాల వద్ద రాత్రి, పగలూ అనే తేడా లేకుండా నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. నీరున్నా పంటకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లతో విద్యుత్తు మోటార్లు కాలిపోయి వ్యయ, ప్రయాసలకు గురవుతున్నారు. విద్యుత్తు కోసం పంట పొలాల వద్ద రాత్రి వేళ రైతులు నిరీక్షించే సమయంలో విష పురుగులు, విద్యుదాఘాతాలతో ప్రమాదాల బారినపడే అవకాశం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి విద్యుత్తు సరఫరాను సక్రమంగా చేయాలని కోరుతున్నారు. యాసంగిలో నాకున్న 9 ఎకరాల్లో బోరు, వ్యవసాయ బావి సహాయంతో వరి సాగు చేశాను. గతంతో పోలిస్తే వరి సాగుకు ఈ ఏడాది ఎరువులు, విత్తనాలు, కూలీలకు, ట్రాక్టర్ దమ్ముకు రేట్లు పెరిగి పెట్టుబడి వ్యయం పెరిగింది. ఇప్పటికే వరిసాగుకు రూ. 1.80 లక్షలు వెచ్చించాను. చీడపీడల బెడద ఎక్కువ ఉండటంతో ఆశించిన దిగుబడి వచ్చే అవకాశం కనిపించటం లేదు. ప్రభుత్వం 24 గంటలూ ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామన్నది. కచ్చితమైన సమయంతో 15 గంటలు సరఫరా చేసినా విద్యుత్తు కష్టాలు తొలుగుతాయి.

# ఆరు దశాబ్దాల బడికి అపూర్వ శోభ




సిరిసిల్ల, : 'మన ఉరు.. మన బడి' కింద సిరిసిల్ల జిల్లాలోని 511 పాఠశాలల్లో మొదటి విడుతలో 172 పాఠశాలలను ఎంపిక చేయగా, అందులో సిరిసిల్ల శివనగర్‌లోని కుసుమ రామయ్య జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఒకటి. 1951లో ప్రారంభమైన ఈ పాఠశాల, 1981లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయింది. అయితే ఇన్నాళ్లు అరకొర వసతులతో అవస్థలు పడ్డ ఈ బడి, నేడు 'మన ఊరు.. మన బడి'తో సకల సౌకర్యాల ఒడిగా మారింది. ఈ పాఠశాల ఆధునీకరణకు ప్రభుత్వం 11,54,708 మంజూరు చేసింది. 7,21,591తో ప్రహరీ నిర్మించారు. 3,69,865తో మేజర్, మైనర్ రిపేర్లు చేశారు. 63,252తో విద్యుత్ సౌకర్యం కోసం కల్పించారు. మరో రెండు గేట్లు, ఫ్యాన్లు, టేబుల్స్, మూత్రశాలల రిపేర్, కిచెన్ల మరమ్మతులు, ఎలక్ట్రానిక్ రిపేర్, సున్నం, రంగులు ఇలా ఎన్నో రకాల పనులు చేశారు. మొదటి విడుతలో పనులు పూర్తయిన ఈ పాఠశాలను ఈ నెల ఒకటిన జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళతో కలిసి నాఫ్స్‌కాబ్ చైర్మన్ రవీందర్ రావు ప్రారంభించారు. పాఠశాలలో మొత్తం 14 తరగతి గదులు ఉండగా, 556 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 25 మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. కంప్యూటర్ రూం, ల్యాబ్ గది,స్మార్ట్ గది, తదితర గదులను విద్యార్థులు వినియోగిస్తున్నారు. అధునాతన టెక్నాలజీ కలిగిన నాలుగు స్మార్ట్ టీవీల ద్వారా డిజిటల్ బోధన చేస్తున్నారు. గ్రీన్ బోర్డులు, పాఠశాల ఆవరణలో 14 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ కోసం 20 కేడబ్ల్యూ సామర్థ్యమున్న సోలార్ ప్యానెల్స్‌ను అమర్చి వినియోగంలోకి తెచ్చారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. పాఠశాలలో మొక్కలు నాటారు. గివ్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో పాఠశాలకు ఆకర్షణీయంగా పెయింట్స్ వేశారు. మన ఉరు..
మనబడిలో భాగంగా చేసిన పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పిస్తున్నాం. మంత్రి కేటీఆర్ సహకారంతో స్కూళ్లను ఆధునీకంగా తీర్చిదిద్దుతున్నాం. విద్యాశాఖ సహకారంతో మౌలిక వసతుల కల్పిస్తున్నాం. సిరిసిల్ల జిల్లాలో మొదటి విడుతలో ఎంపికైన పాఠశాలల్లో పనులు చివరి దశలో ఉన్నాయి. బడుల రూపు రేఖలు మారుతున్నాయి.

# ఊరూరా కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలు



వర్ని : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం ఉమ్మడి జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నది. ఊరూరా కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఉత్సాహంగా తరలివస్తున్నారు. శిబిరంలో వైద్య సిబ్బంది నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలను అందజేస్తున్నారు. వర్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తనిఖీ చేశారు. శిబిరంలో ఇప్పటి వరకు ఎంత మందికి కంటి పరీక్షలు నిర్వహించారు, ఎన్ని కళ్లద్దాలు పంపిణీ చేశారు తదితర వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.
గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన వారికి 100 శాతం కంటి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు కలెక్టర్ వెంట తహసీల్దార్ విఠల్, ఎంపీవో చందర్ తదితరులు ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో 14,799 మందికి నేత్ర పరీక్షలు చేసి, 1873 మందికి కళ్లద్దాలు అందజేశారు.
కామారెడ్డి జిల్లాలో మొత్తం 5,622 మందికి పరీక్షలు నిర్వహించి 681 మందికి కంటి అద్దాలను అందజేసినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మణ్‌సింగ్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 76,835 మందికి పరీక్షలు నిర్వహించి 13,964 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశామని తెలిపారు. 1,192 మందికి కంటి అద్దాలు అందజేసినట్లు డీఎంహెచ్‌వో సుదర్శనం తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1,32,793 మందికి పరీక్షలు నిర్వహించి, 47,766 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు

# రేషన్ డీలర్లకు బయోమెట్రిక్
# ఆధారంగా సరుకుల పంపిణీ



నిర్మల్ : రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాలశాఖ ద్వారా పేదలకు అందిస్తున్న నిత్యావసరు సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం రేషన్ డీలర్లకు మళ్లీ ఈ-పాస్ (బయోమెట్రిక్ విధానం) అమలు చేయనుంది. ఈనెల నుంచే దీన్ని అమలు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ సాంకేతిక కారణాలతో వచ్చే నెల నుంచి వందశాతం ఈ-పాస్ సరుకుల పంపిణీకి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. కరోనాకు ముందు ఆయా రేషన్ షాపు డీలర్లకు ఈ-పాస్ విధానం ద్వారా బియ్యాన్ని రేషన్ షాపులకు సరఫరా చేసేది. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తాత్కాలికంగా దీన్ని రద్దు చేసి మ్యానువల్ విధానంలో అమలు చేస్తుండడంతో రేషన్ డీలర్లు ఈ-పాస్ విధానం ద్వారా బియ్యం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 8.17లక్షల కుటుంబాలున్నాయి. 7.72 వేల కుటుంబాలు రేషన్ పొందుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 355 రేషన్ దుకాణాలకు గాను 1.92లక్షల కుటుంబాలు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 278 దుకాణాలకుగాను 1.40 లక్షల కుటుంబాలు, మంచిర్యాల జిల్లాలో 423 రేషన్ షాపులకుగాను 2.20లక్షలు, నిర్మల్ జిల్లాలో 412 రేషన్‌షాపులకుగాను 2.10 లక్షల కుటుంబాలు రేషన్ పొందుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతినెలా 1 నుంచి 15లోగా తెల్లరేషన్‌కార్డుతో పాటు అంత్యోదయ, అన్నపూర్ణ, తదితరకార్డులున్న వారికి ఒక్కొక్కరికి 5కిలోల చొప్పున బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యాన్ని అందిస్తున్న నేపథ్యంలో వచ్చే నెల నుంచి ఈ-పాస్ విధానం ద్వారా రేషన్ డీలర్లకు బియ్యాన్ని సరఫరా చేయనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఆయా రేషన్ షాపుల ద్వారా తెల్లకార్డు, అన్నపూర్ణ, అంత్యోదయకార్డులున్న లబ్ధిదారులకు ఈ-పాస్ బయోమెట్రిక్, ఐరిస్ విధానంలో బియ్యాన్ని ప్రతినెలా అందిస్తున్నారు. జిల్లాలోని ఆయా గోదాంల నుంచి రేషన్ షాపులకు వచ్చే బియ్యం బ్యాగుల్లో 50 కిలోలు ప్రభుత్వం ప్యాకింగ్ ఉన్నప్పటికీ రేషన్ డీలర్లకు కిలో నుంచి కిలోన్నర వరకు తక్కువగా వస్తున్నాయని ప్రభుత్వానికి విన్నవించారు. తాము లబ్ధిదారులకు బయోమెట్రిక్ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన బియ్యాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని, తమకు వచ్చే బ్యాగుల్లో కోత ఉండడంపై నష్టపోతున్నామని రేషన్ డీలర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మళ్లీ ఈనెల నుంచే బయోమెట్రిక్ ఈ పాస్ ద్వారా రేషన్ సరుకులు అందించాలని ఆదేశించినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల వచ్చే నెల నుంచి వందశాతం అమలు చేయాలని నిర్ణయించింది. రేషన్ డీలర్లు ఉమ్మడి జిల్లాలోని 17 ఎంఎల్‌ఎస్ గోదాముల్లో రేషన్ సరుకుల బియ్యాన్ని పొందేందుకు తప్పనిసరిగా గోదాముకు వెళ్లి బయోమెట్రిక్ ద్వారానే బయోమెట్రిక్ ద్వారా 50 క్వింటాళ్ల వరకు ఒకేసారి గోదాములో ఉన్న బియ్యాన్ని తూకం చేసి లారీల ద్వారా రేషన్‌షాపులకు తరలిస్తారు. దీనివల్ల రేషన్ బ్యాగుల్లో కేజీ బియ్యం 50 కిలోల కంటే తక్కువగా ఉన్నా, అది అనుమతించక పోనుండడంతో తమకు నష్టం జరగదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క డీలరుకు 200 క్వింటాళ్ల బియ్యం వస్తే నాలుగుసార్లు బయోమెట్రిక్ ఈ-పాస్ విధానం ద్వారా బియ్యా న్ని గోదాముల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానంపై రేషన్ డీలర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయా జిల్లాల పౌర సరఫరాలశాఖ డీఎంలు రేషన్ డీలర్లకు ఈపాస్ విధానంపై మళ్లీ శిక్షణ ఇచ్చి బియ్యం రేషన్ దుకాణాలకు పాత విధానం ద్వారా తీసుకునేందుకు చర్యలు తీసుకోవడంతో డీలర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చిరుధాన్యాల సాగుపై అవగాహన



ముకరంపుర, : వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులకు చేయూతనందించేందుకు కరీంనగర్‌లోని చింతకుంటలో గల వ్యవసాయ పరిశోధనా స్థానం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నది. అందులో భాగంగా ఆధునిక యంత్ర పరికరాలతో క్షేత్ర ప్రదర్శనతో పాటు చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించింది. కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ముఖ్య అతిథిగా హాజరై జడ్పీ సీఈవో ప్రియాంకతో కలిసి ఈ సదస్సును ప్రారంభించారు. వందలాది మంది రైతులు తరలిరాగా, అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. అలాగే సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులు తమ ఆధునిక యంత్ర పరికరాలు, చేతితో నడిపించే పరికరాలు, పురుగు మందులు పిచికారీ చేసే డ్రోన్, బూమ్ స్ప్రేయర్లను ప్రదర్శించి, వాటి వినియోగం, ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీ వివరాలను వివరించారు. రైతులు యంత్ర పరికరాలు, చిరుధాన్యాల సాగుపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. డాక్టర్ పీ రాజయ్య వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, డాక్టర్ మధూకర్‌రావు చిరుధాన్యాల సాగు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వ్యవసాయంలో దుక్కి దశ నుంచి ధాన్యాన్ని బస్తాల్లో నింపే వరకు యంత్రాలు, పరికరాలను వినియోగించే విధంగా పరిశోధనలు చేస్తున్నాం. ముఖ్యంగా చేతితో కలుపు తీసే యంత్రాలతోపాటు ఇతర పరికరాలను పరిశోధనా స్థానంలోనే రూపొందించి లాభాపేక్ష లేకుండా రైతులకు విక్రయిస్తున్నాం. కొత్త యంత్రాలను రూపొందిస్తున్నాం. ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి చేసిన యంత్రాలను సైతం మన సాగు విధానాలకు అనుగుణంగా రూపొంది స్తున్నాం. ముఖ్యంగా వరి కొయ్యలను కాల్చకుండా భూమిలోనే దున్ని ఎరువుగా మార్చేలా పరికరాలను వినియోగించాలి. యాంత్రీకరణతో రైతులకు పని సులువు అవుతుంది. సమయం కూడా కలిసివస్తుంది.

# జూనియర్ కాలేజీల్లో బయోమెట్రిక్



మంచిర్యాల : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూనియర్ కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరు విధానం ఈ నెల నుంచి ప్రారంభమైంది. ఇప్పటికే కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలల్లో పకడ్బందీగా అమలవుతుండడంతో అన్ని ప్రభుత్వ కళాశాలల్లో అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గతంలో 2016-17లో విద్యార్థులతోపాటు బోధన, బోధనేతర సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు విధానం ప్రవేశపెట్టగా సాంకేతిక కారణాలతో ఆగింది. అనంతరం కరోనాతో పక్కన పెట్టారు. తిరిగి నూతన యంత్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించడంతో సత్ఫలితాలనిస్తోంది. వచ్చే సంవత్సరం నుంచి విద్యార్థులకు కూడా ప్రభుత్వం అమలు చేయనుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బయోమెట్రిక్ విధానం అమలులోకి తీసుకురావడంతో హాజరు శాతం పెరగడమే కాకుండా సమయపాలన మెరుగుపడుతుంది. మంచిర్యాల జిల్లావ్యాప్తంగా 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 201(బోధనా సిబ్బంది 155, బోధనేతర సిబ్బంది 36, 10 మంది ప్రిన్సిపాల్స్) పని చేస్తున్నారు. వీరు రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహిస్తున్నారు. కళాశాలల్లో కొత్తగా ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాల్లో ఉదయం కళాశాలకు వచ్చిన వెంటనే, సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో హాజరు నమోదు చేస్తున్నారు. విధులకు అధ్యాపకులు, ఉద్యోగులు హాజరు కావాల్సిందే. ప్రతి ఒక్కరూ వేలిముద్ర వేయాల్సిందే. దీనితో సిబ్బందిలో క్రమ శిక్షణ మెరుగవుతోంది. అంతే కాకుండా సరైన సమయంలో విద్యతోపాటు కళాశాల కార్యాలయ పనులు ఏమైనా ఉంటే అందనున్నాయి. అంతే కాకుండా అందరి వివరాలు ఆన్‌లైన్‌లో పర్యవేక్షించవచ్చు. గైర్హాజరు శాతం ఎక్కువగా ఉంటే దానికి గల కారణాలు తెలుసుకోవచ్చు.

# ఆసిఫాబాద్ జిల్లాలో తగ్గిన 'ఉపాధి' పని దినాలు



ఆసిఫాబాద్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కల్పించాల్సిన పనిదినాలు ఏటా తగ్గుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికను కేంద్రం ఖరారు చేసింది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత ఏడాదితో పోల్చుకుంటే వచ్చే సంవత్సరం దాదాపు లక్షల పనిదినాల్లో కోత విధించనున్నట్లు తెలుస్తోంది. ఆసిఫాబాద్ జిల్లాలో అయిదు లక్షలు పనిదినాలు తగ్గుతున్నాయని సంబంధిత శాఖాధికారులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులపై ఆధారపడి జీవించే పేద మధ్య తరగతి ప్రజలకు ఈ తాజా నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. దీని ప్రభావం జిల్లాలోని లక్షలాది కుటుంబాలపై పడనుంది. గతంలో ఉపాధి హామీ ప్రణాళికలో అంచనాలకు మించి కూలీలు పనికి వస్తే పదిహేను శాతం పనిదినాలను పెంచుకునేందుకు అవకాశం ఉండేది. ప్రస్తుతం కూలీల సంఖ్య, వారికి కేటాయించిన పనులు, చెల్లింపులు అన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. డిమాండ్ మించి పనులు కల్పించే అవకాశం లేదు. ఒక వేళ పరిమిత పనిదినాలకు వినియోగించుకుంటే కూలి డబ్బులు వచ్చే పరిస్థితి లేదని ప్రతియేటా వందశాతం లక్ష్యాన్ని ఎక్కడ చేరుకోవడం లేదని ప్రస్తుత నిబంధనలతో వందశాతం పనులు చేస్తే కూలీలు ఖాళీగా ఉండాల్సిందేనని తెలుస్తోంది. నిర్ణీత కొలతల ప్రకారం కూలీలు పని చేస్తే రోజు గరిష్ట ధర రూ. 257గా నిర్ణయించినా కొలతల్లో తేడా కారణంగా సగటున రూ. 200నుంచి రూ. 220మించి డబ్బులు రావడం లేదు. రికార్డుల ప్రకారం నమోదైన
జాబ్ కార్డులు, కూలీల సంఖ్య కంటే తక్కువ మందే ఈ పనులను వినియోగించుకుం టున్నారు. జిల్లాలో 1,23,537 జాబ్ కార్డులు ఉండగా 2,52,381మంది కూలీలు పని చేస్తున్నారు. ఇందులో 80శాతం మేర రెగ్యులర్ కూలీలు ఉండగా 20శాతం మేర కూలీలు పోవడం లేదు. 2022-23సంవత్సరంలో 45,25,897 పని దినా లను లక్ష్యంగా పెట్టుకోగా ఈ ఏడాది తగ్గించి 39,92,111 పనిదినాలను కల్పిస్తున్నట్లు 5,33,786 పనిదినాల కోత విధిస్తున్నట్లు అర్థమవుతోంది.

# కరెంటు కోతలపై కదం తొక్కిన కాంగ్రెస్



దిలావర్‌పూర్ : వేళాపాళా లేని కరెంటు కోతలపై కాంగ్రెస్ పార్టీ కదం తొక్కింది. రైతులతో కలిసి నిరసనకు దిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు 61వ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. సుమారు గంటపాటు జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసు కున్న ఇన్‌చార్జి ఎస్సై పాకాలగీత పోలీసులతో కలిసి వచ్చి రైతులను ఒప్పించే ప్రయత్నం చేశారు. రైతులు ససేమిరా అనడంతో చేసేది లేక నిర్మల్‌రూరల్ సీఐకి సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న సీఐ శ్రీనివాస్ రాస్తారోకో విరమిం చాలని కోరారు. అందుకు రైతులు నిరాకరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదా లు చేశారు. ఎండిపోయిన మొక్కజొన్న కర్రలను ప్రదర్శించారు. ప్రభుత్వం చెప్పే దానికి చేసే దానికి పొంతన లేదని అన్నారు. పోలీసులు బలవంతంగా రైతులను తొలగించారు. వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. పోలీసుల తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరూ కలిసి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. విద్యుత్ శాఖ డీఈఈ వచ్చే వరకు కదిలేది లేదంటూ భీష్మించారు. పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సీఐశ్రీనివాస్ డీఈఈకి ఫోన్ చేశారు. వెంటననే చేరుకున్న డీఈఈ రైతులను ఒప్పించే ప్రయత్నం చేశారు. రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐ శ్రీనివాస్, విద్యుత్‌శాఖ డీఈ నాగరాజు, ఎస్సై గీతలు డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, జడ్పీటీసీ రమణారెడ్డి, సర్పంచ్ వీరేశ్‌లతో చర్చలు జరిపి పంటలు ఎండిపోకుండా చూస్తామని హామీ ఇచ్చి రైతులను శాంతింపజేశారు. కరెంటుకోతలతో రైతులను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దగా చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి.ముత్యంరెడ్డి అన్నారు. గురువారం రైతులతో కలిసి రాస్తారోకో, ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తెలంగాణ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 24 గంటలు కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రోజులో కనీసం ఆరుగంటలు కూడా ఇవ్వలేకపోతోందని అన్నారు. ఆరుగంటల సరఫరాలో కూడా కోత విధిస్తూ రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని విమర్శించారు. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం మాట నమ్మి రైతులు యాసంగి పంటలు సాగుచేస్తే విద్యుత్‌కోతలతో రైతులకు కంటి మీద కునుకులేకుండా పోతోందన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**